ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 26, ఏప్రిల్ 2025 | 16 పేజీలు



## రాజకీయాల్లోకి బాలయోగి...!

-త్వరలోనే ప్రధాన పార్టీలోకి

-విద్యావేత్తగా, జర్నలిస్టుగా సుదీర్ఘ అనుభవం

-30 ఏళ్ల పాటు క్రీడా సేవలు

భద్రాచలం,ప్రభాతవార్త :

2వ పేజీలో...




16వ పేజీలో...

# ష.. గప్‌చుప్
# అంతా నిశ్శబ్దం

దమ్మపేట తహశీల్దార్ ఆఫీస్‌లో ఏదో జరుగుతున్నది

వెళ్ళిన ఆఫీసర్ మళ్ళీ రాలేదెందుకు

దొంగవారసత్వాల ప్రస్తావన ఎందుకు వచ్చింది

ఏజన్సీ చట్టాలకు విఘాతం కలిగించారా

రెవెన్యూ మంత్రి టేబుల్‌కి చేరిన సమాచారమేమి

అశ్వారావుపేట-ప్రభాతవార్త : రాష్ట్రంపై ఓ కన్ను.. దమ్మపేట తహశీల్దార్ కార్యాలయంపై రెండో కన్ను అంటూ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించిన విషయం అందరికీ గుర్తుండే ఉంటుంది. 2024 డిశెంబర్ చివరి వారంలో ఓ పత్రిక ఇలాటి కథనాన్ని అందించింది (వార్త కాదు). సాక్షాత్తూ రెవెన్యూ మంత్రే 27.12. 2024న ఈ ఆఫీస్‌ని ప్రత్యేకంగా తనిఖీ చేసిన సందర్భంలోని ఈ వార్త మండల ఏజన్సీని గడగడలాడించిందనీ కొన్ని వర్గాలకు కంటిమీద కునుకు లేకుండా చేసిందనీ.. గుసగుసలు వినపడీ వినపడనట్లు వినిపించాయి. రెవెన్యూ మంత్రి చాలా సమయాన్ని కేటాయించి సిబ్బందిపై ప్రశ్నల వర్షం కురిపించారారోజున. ఈ సందర్భంగా మంత్రి లేవనెత్తిన అంశాల ప్రాతి పదికన పరిశీలించి చూసినప్పుడు., ఆయన అంతరార్థాన్ని దాదాపుగా అంచనా వేశారప్పుడు.



16వ పేజీలో...

# శాంతి చర్చలకు ముందుకు రావాలి

-బీజాపూర్ -తెలంగాణ సరిహద్దుల్లో కొనసాగుతున్న ముట్టడి నిర్మూలన సైనిక చర్య తక్షణమే నిలిపివేయాలి

-మావోయిస్టు నార్త్ - వెస్ట్ సబ్ జోనల్ బ్యూరో రూపేష్

చర్ల, ప్రభాతవార్త :

శాంతి చర్చలకు ముందుకు రావాలని, బీజాపూర్ –తెలంగాణ సరిహద్దుల్లో కొనసాగుతున్న ముట్టడి నిర్మూలన సైనిక చర్య తక్షణమే నిలిచివేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) నార్త్ –వెస్ట్ సబ్‌జోనల్ బ్యూరో రూపేష్ శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. శాంతి చర్చల ద్వారా సమస్య పరిష్కారం కావాలని అందరూ కోరుకుంటున్నారని, శాంతి చర్చలకు మా పార్టీ ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని, శాంతి చర్చలకు సంబంధించి మా పార్టీ కేంద్ర కమిటీ లేఖలు కూడా జారీ చేసిందని, విశ్వాస రాహిత్యాన్ని తొలగించేందుకు మా వైపు నుంచి నిరంతర ప్రయత్నాలు




వివరాలు 16వ పేజీలో...

# ఉగ్రవాదాన్ని తుదముట్టించాలి

- పాకిస్తాన్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా మిన్నంటిన నిరసనలు
- మేం తలచుకుంటే పాకిస్తాన్ రూపురేఖలు కూడా మిగలవని హెచ్చరిక

ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని, ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని ఆయా పార్టీల నేతలు అన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాశ్మీర్‌లో పాక్ ప్రేరేపిత మత ఛాందస ఉగ్రవాదుల దాడిలో అశువులు బాసిన అమాయక పర్యాటకులకు నివాళులర్పించారు. పాకిస్తాన్ ఉగ్ర వాదులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పహిల్గమ్ ఘటనలో ఉగ్రవాదుల చేతిలో మృతి చెందిన కుటుంబాలకు శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు.



# ఉమ్మడి జిల్లా దారులన్నీ..
# కేసీఆర్ సభ వేపే

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

ఒకనాడు ఉద్యమాన్ని ఉధ్రృతలూగించేందుకు వరంగల్ జిల్లా సభలు, సమావేశాలు జరిపి సమరశంఖాలు, సింహగర్జనను జరిపి తమ ఉద్యమ బలాన్ని నిరూపించుకునేది బీఆర్ఎస్. బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి 16నెలలు అవుతున్న సమయంలో మళ్లీ వరంగల్ కేంద్రంగా పార్టీ అవిర్భావ రజతోత్సవ సభను ఈనెల 27న నిర్వహించేందుకు సర్వం సిద్దం చేశారు. బహిరంగ సభకు జనసమీకరణపై ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి కార్యకర్తలను తరలించేందుకు రంగం సిద్దం చేసుకున్నారు. ఖమ్మం జిల్లా నుంచి 30వేలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి 20వేల మంది కార్యకర్తలను తరలించేందుకు ఏర్పాట్లు పూర్తి



2వ పేజీలో...



రేపే ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ సభ కేసీఆర్ రాక

ఉమ్మడి జిల్లాలో 60వేల మంది సభకు హాజరు

సభ సమీకరణ కీలక పాత్ర వద్దిరాజుదే

## ఉమ్మడి జిల్లా దారులన్నీ వరంగల్ కేసీఆర్ సభ వైపే

(మొదటి పేజీ తరువాయి..)

చేశారు. వరంగల్‌కు దగ్గరలో ఉన్న ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి నుంచి కనీసం 30వేల మందికి తగ్గకుండా కార్యకర్తలను తరలించే పనిలో ఉన్నారు నేతలు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి భద్రాచలం, ఇల్లందు, కొత్తగూడెం, పినపాక, అశ్వరావుపేట నుంచి 20వేల మందిని తరలిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో ఓడిపోయిన ఎమ్మెల్యేలకు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించి ఆ నియోజకవర్గాల్లో కార్యకర్తలు సమీకరించేందుకు బస్సులు, ఇతర వాహనాలు ఏర్పాటుకు పార్టీ హైకమాండ్ నిధులను కూడా ఇచ్చేసింది. ఖమ్మంలో ఎమ్మెల్సీ తాత మధు పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మదన్‌లాల్, లింగాల కమల్‌రాజ్, సండ్ర వెంకటవీరయ్యలు ఆయా నియోజకవర్గాల బాధ్యతలు తీసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన వనమా వెంకటేశ్వరరావు, హరిప్రియ, రేగా కాంతారావు, మెచ్చా నాగేశ్వరరావు అలాగే భద్రాచలం నియోజకవర్గంలో కొంతమంది నాయకులు ఈ సభకు కార్యకర్తలను తరలించనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఇందుకోసం ఖమ్మం జిల్లా నుంచి 570 బస్సులను, 600 కార్లను సిద్ధం చేశారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి 500 బస్సులు 500 కార్లను ఏర్పాటు చేశారు. గ్రామాల్లో బీఆర్ఎస్ జెండాల గద్దెలకు రంగులు వేసి లేని చోట కొత్తవాటిని నిర్మించి బీఆర్ఎస్ జెండా పండుగను ఘనంగా నిర్వహించుకునేందుకు పార్టీ కార్యకర్తలు భారీగా తరలిరావాలని హైకమాండ్ పిలుపుతో పల్లెల్లో గులాబి వాతావరణం కనిపిస్తోంది.

**ఉమ్మడి జిల్లాలో వద్దిరాజు కీలక బాధ్యతలు**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్లమెంట్ పార్టీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర గత 20రోజులుగా ఉమ్మడి జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటిస్తూ కార్యకర్తలను సమన్వయం చేస్తూ వరంగల్ సభకు వెళ్లవల్సిన అవసరాన్ని కార్యకర్తలకు తెలియజేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ తరుపున ఉమ్మడి జిల్లాలోని పలు నియోజకవర్గాలు తిరిగి కార్యకర్తలను మొబైలేజ్ చేసిన నాయకుడు వద్దిరాజు రవిచంద్ర. ప్రదానంగా బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలన సాగించి అధికారం పోగోట్టుకున్నప్పటికి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలు విఫలమైన విషయాన్ని వెలిగెట్టి చాటేందుకు ఈ సభ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రజలకు తెలియజేస్తు పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపుతున్నారు. "తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో" అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రాన్ని సిద్ధింపచేసిన కేసీఆర్ ఈ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి తెలంగాణ పితమహుడుగా పేరు తెచ్చుకొని ఆ నాయకత్వమే శ్రీరామరక్షగా ప్రజల్లో భావన ఉందని తెలుపుతున్నారు. మా పార్టీ 25 ఏళ్లలోకి అడుగు పెడుతుంది. రాబోయే పాలనలో మరో 50ఏళ్లు పరిపాలించి తెలంగాణలో క్రీయాశీలక పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్రానికే కాక భారత్ ప్రజానికానికి దిక్సూచిగా నిలబడతామని వివరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం నెల రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి ఏడాదిన్నర పూర్తికావస్తున్నా అమలు చేయడంలో విఫలమయ్యారని పేర్కొంటున్నారు. ఈ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పర్చి దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలపాలనే ధ్యేయం కేసీఆర్‌కు ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16నెలల్లో ఏ ఒక్క వాగ్దానం అమలు చేయలేకపోయారని తెలంగాణలో ఈ పార్టీ మరో 20ఏళ్ల పాటు ఉంటుందని సభల్లో పేర్కొంటున్నారు.

## రాజకీయాల్లోకి బాలయోగి...!

**భద్రాచలం,ప్రభాతవార్త :**

విద్యావేత్తగా, జర్నలిస్టుగా, క్రీడ నిర్వాహకుడిగా సుదీర్ఘ అనుభవం కలిగిన భద్రాచలంకు చెందిన తోటమల్ల బాలయోగి రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్నట్లు వినికిడి. భద్రాచలానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు, ఏజెన్సీ టైగర్‌గా పేరొందిన ప్రముఖ రాజకీయ పార్టీకు చెందిన జిల్లా నాయకుడి ఆధ్వర్యంలో త్వరలోనే పార్టీలో చేరేందుకు సమాలోచనలు జరుపుతున్నట్లు తెలిసింది. జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అన్ని వర్గాల ప్రజలతో ఆయనకు సంబంధాలు ఉన్నాయి. చక్కని పరిచయాలు కలిగిన బాలయోగి చేరికతో ఆ పార్టీ మరింత బలోపేతం కావడం ఖాయంగా స్పష్టమవుతోంది. పార్టీ పెద్దల సమక్షంలోనే బాలయోగి పార్టీలో చేరనున్నట్లు ప్రచారంలో ఉంది.

**-బాలయోగి రాజకీయ రంగ ప్రవేశం :**

భద్రాచలం పట్టణానికి చెందిన తోటమల్ల బాలయోగి జిల్లా వాసులకు సుపరిచితులు. లెక్చరర్ గా, ప్రిన్సిపాల్ గా దాదాపు పాతికేళ్ల పాటు పని చేశారు. ఇతని వద్ద చదువుకున్న విద్యార్థిని,విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద



ఎత్తున ఉన్నారు. పలు ప్రధాన దినపత్రికల్లో పాత్రికేయునిగా కూడా సుదీర్ఘ కాలం పాటు పనిచేయడంతో జిల్లా వ్యాప్తంగా బాలయోగికి చక్కని పరిచయాలు ఉన్నాయి. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేశారు. మరోవైపు మన్యంలో మూడు దశాబ్దాల పాటు క్రీడా ప్రగతికి కూడా బాలయోగి పాటుపడ్డారు. నెహ్రూ కప్ క్రికెట్ వ్యవస్థాపకునిగా 1994 నుంచి భద్రాచలం పట్టణంలో నెహ్రూ కప్ క్రికెట్ అంతరాష్ట్ర క్రికెట్ పోటీల నిర్వహణ ద్వారా వేలాదిమంది యువతి, యువకులు క్రికెట్ లో నైపుణ్యం సాధించేందుకు దోహదపడ్డారు. ఆచార్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ఇవ్వడం, విద్యలో ప్రతిభ చాటుతున్న పిల్లలకు ప్రోత్సాహకాలు అందించి తనదైన శైలిలో సేవ చేస్తున్నారు. భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ కళాశాల విద్యా ప్రగతికి పాటుపడుతున్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కూడా బాలయోగి చురుకుగా పాల్గొన్నారు. ఆయన పాటల రచయిత. గాయకుడు కూడా. ఏజెన్సీలో అల్లూరి సీతారామరాజు ఏకపాత్రాభినయం ప్రదర్శనలు కూడా ఇచ్చిన కళాకారులు కూడా. పలు లఘు చిత్రాల్లో కూడా నటించారు.

ఇంటర్, డిగ్రీలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో కీలక నేతగా పనిచేశారు. 2013 స్థానిక సంస్థల ఎన్నికల్లో భద్రాచలం జడ్పిటిసి స్థానం ఎస్సీ జనరల్ కి రిజర్వుడు కాగా బాలయోగి టిడిపి నుంచి టికెట్ ఆశించి నామినేషన్ వేసి బీఫామ్ రాకపోవటంతో ఆ ఎన్నిక నుంచి వైదొలిగారు.

బాలయోగి సతీమణి శాంతి ప్రియ ఇంగ్లీష్ అధ్యాపకురాలుగా భద్రాచలం గిరిజన గురుకులంలో ఐదేళ్లుగా పనిచేస్తున్నారు.

## కేతపల్లి మండల కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

### ఎల్కతుర్తిలో జరగబోతున్న రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుంది



**ప్రభాతవార్త కేతేపల్లి ఏప్రిల్ 25** నల్గొండ జిల్లా కేతేపల్లి మండలంలో చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ఉద్యమ పార్టీగా మొదలైన బీఆర్ఎస్ ప్రస్థానం రాజకీయ పార్టీగా ఎదిగి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేసింది, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ ప్రజల ఇబ్బందులను చూసి ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడి తెలంగాణాను సాధించారు, రజతోత్సవ సభ తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ పతనం ప్రారంభమవుతుంది,కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలన్నీ బోగస్ అని తేలిపోయింది, టీఆర్ఎస్కా. బీఆర్ఎస్కా సభ అనేది మీకు ఎందుకు,కేసీఆర్ సభ కోసం ప్రజలు వస్తున్నారు, పార్టీలకు అతీతంగా సభకు వచ్చేందుకు ప్రజలు కదులు తున్నారు, దాన్ని కాంగ్రెస్ నాయకులు తట్టుకోలేక పోతున్నారు ఎప్పటికైనా తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష, ఎల్కతుర్తిలో సభలో కేసీఆర్ మాటలు వినేందుకు యావత్ తెలంగాణ ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు, ఒక దానం నాగేందరే కాదు కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యే కూడా కేసీఆర్ గుమ్మం కాడా కావలి కాసే రోజులు వస్తాయి, సీఎం రేవంత్రెడ్డి ప్రజలకు భయపడి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదు,కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయి,వరంగల్ సభతో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు రావడం ఖాయం,రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ పాలన రావాలని కోరుకుంటున్నారు,రాబోయే రోజుల్లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ విజయం తథ్యం,రెండు పర్యాయాలు సీఎంగా ఉన్న కేసీఆర్ రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపాడు,బీఆర్ఎస్ అధినేత మాజీ అధ్యక్షతన నిర్వహించే రజతోత్సవ సభకు నియోజకవర్గ ప్రజలు తరలిరావాలని అన్నారు, మాజీ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, మాజీ మునిసిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, కితేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు మారం వెంకటరెడ్డి, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు వేణు మాధవరెడ్డి, పల్లె విజయ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 27న ఆదర్శ పాఠశాల లో ప్రవేశ పరీక్ష

*డిండి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త*

డిండి మండలం స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదర్శ పాఠశాల లో ఈ విద్యా సంవత్సరం 20252026 కు గాను 6వ తరగతికి 100 సీట్లకు,7,8,9,10 తరగతులకు మిగిలిన సీట్లకు ఈ నెల 27 న, ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డి.నారాయణరెడ్డి ఒక ప్రకటన లో పేర్కొన్నారు. హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. 27న 6వ తరగతి విద్యార్థులకు ఉదయం10 గంటల నుండి 12 గంటల వరకు 7వ,8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుండి 4గంటలవరకు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. సందేహాలకు 9490696989 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలన్నారు.

## జస్టిస్ షమీమ్ అక్తర్ నీ మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి

*నల్గొండ ప్రభాతవార్త ఏప్రిల్ 25*



ఒకరోజు నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర మానవ హక్కుల చైర్ పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ని ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేస్తున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

## నల్గొండ గడియారం సెంటర్లో కొవ్వొత్తుల ర్యాలీ

*నల్గొండ . ఏప్రిల్ 25. ప్రభాతవార్త.*



నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ గడియారం సెంటర్లో పెద్ద ఎత్తున కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ... పాకిస్తాన్ ప్రేరిత ఉగ్రవాదుల అమానుష దారుణకాండను.. ప్రపంచంలోని ప్రతి ఒక్కరు ఖండించాలని. ఉగ్రవాదులను భారతదేశం నుండి తరిమికొట్టే విధంగా భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని.. ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు ప్రభుత్వానికి మద్దతు ప్రకటించాలని కోరారు పహల్గామ్ ఉగ్ర దాడికి నిరసనగా... నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీలో భారీ ఎత్తున పాల్గొన్నారు.రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్.. మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ లు అభిమన్యు శ్రీనివాస్, మారగోని గణేష్ రావుల శ్రీనివాస్ రెడ్డి ,యుగంధర్ రెడ్డి సయ్యద్ జాఫర్, జమాల్ ఖాద్రి, మెరుగు గోపి, దండంపల్లి సత్తన్న, సూర మహేష్, రంజిత్,బొజ్జ వెంకన్న షాంసుందర్, స్వామి, వింజమూరు లక్ష్మణ్, పెరికే యాదయ్య కంకణాల వెంకటరెడ్డి యాట జయప్రద రెడ్డి మామిడి పద్మ కొండ్ర స్వరూప షాంసుద్దీన్,పేర్ల అశోక్, ముఖ్య నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మార్వో...

*చింతపల్లి ఏప్రిల్ 25 ప్రభాత వార్త :*

మండల కేంద్రంలోని పిబిసి ( ప్రాజెక్ట్ బెనిఫిట్ కమిటీ) ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మార్వో రమాకాంత్ శర్మ సందర్శించారు. కొనుగోలు ప్రక్రియను రికార్డులను పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు.!!ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ. ఇప్పటివరకు 106 మంది రైతుల వద్దనుండి 12566బ్యాగ్స్ 5026.40 టన్నుల ధాన్యన్ని కొనుగోలు చేసినట్టు తెలిపారు..రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని సూచించారు...వారివెంట రెవిన్యూ సిబ్బంది ప్రశాంత్,శివ పాల్గొన్నారు.

# నవభారత్ చోరీ కేసును ఛేదించిన పోలీసులు

**- ఇద్దరు నింధితుల అరెస్టు... 250 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం**

**- వివరాలు వెల్లడించిన పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్**



**పాల్వంచ క్రైం, ఏప్రిల్ 25 - ప్రభాతవార్త:**

పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచ నవభారత్ ఎంప్లాయిస్ క్వార్టర్స్‌లో జరిగిన వరుస చోరీల సంఘటనను ఎట్టకేలకు పోలీసులు ఛేదించారు. పోలీసులకు దొరక్కకుండా పారిపోయిన దొంగలు మరలా ఖాకీల చేతికి చిక్కారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం సీసీఎస్, పాల్వంచ టౌన్ పోలీసులు సంయుక్తంగా టీమ్‌గా ఏర్పడి నింధితుల కోసం గాలింపు చర్యలు చేపట్టగా శుక్రవారం వారిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా పాల్వంచ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్ వివరాలు వెల్లడించారు., గతంలో అరెస్టు చేసిన మధ్యప్రదేశ్‌కు చెందిన అనిల్ సింఘార్ బెయిల్ కోసం కొత్తగూడెం కోర్టుకు సదరు చోరీ కేసులో నిందితులుగా ఉన్న వారు కోర్టుకు వచ్చారన్న సమాచారం మేరకు పాల్వంచ పోలీసులు, ఇదే కేసులో నింధితులను పట్టుకున్నారు. ప్రధాన నింధితుడు అయిన మధ్యప్రదేశ్ రాష్ట్రం ధార్ జిల్లా తండా పోలీస్ స్టేషన్ తండా గ్రామానికి చెందిన పింటూ బవార్, శోభన్ సింగ్ సోలంకిలను పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. వీరు గతంలో అరెస్టు అయిన అనిల్ సింఘార్ బెయిల్ కోసం కొత్తగూడెం కోర్టుకు రావడంతో పాల్వంచ పోలీసులు సదరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించారు. వీరి వద్ద నుంచి బెయిల్ ఖర్చుల నిమిత్తం తీసుకొచ్చిన దొంగ బంగారం నగలు 240 గ్రాములు, ఒక స్మార్ట్ ఫోన్, కీ పాడ్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. విచారణ అనంతరం వీరిద్దరిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించడం జరిగింది. పరారీలో ఉన్న మిగిలిన నింధితుల కోసం గాలిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో సీఐ సతీష్, ఎస్సైలు రాఘవయ్య, సుమన్, ఇంటిలిజెన్స్ ఎస్సై ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

# అతిగా మద్యం త్రాగి వాహనాలు నడిపిన కేసులలో 20 మందికి జరిమానా

**కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 25 - ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కోర్టులో 20 మందికి జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు శుక్రవారం తీర్పుచెప్పారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ కథనం ప్రకారం వాహనాలు నడుపుతుండగా తొమ్మాందుగురిని (9) ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం తాగినట్టు రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ ముందు వారు నేరం ఒప్పుకొనగా జరిమానా విధించారు. కొత్తగూడెం మూడో టౌన్ ఎస్ఐ పురుషోత్తం వాహన తనిఖీ చేస్తుండగా మ్నధ్య త్రాగిన ముగ్గురిని ని బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్టుగా రుజువు కాగా వారిని కోర్టులో ప్రవేశపెట్టగా వారు నేరం ఒప్పుకున్నారు, జరిమానా విధించగా చెల్లించారు. పాల్వంచ టౌన్ ఎస్ఐ డి. రాఘవయ్య పర్యవేక్షణలో వాహన తనిఖీ చేయుచుండగా ఎనిమిది మంది వ్యక్తులు మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు. వారికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశ పెట్టగా మెజిస్ట్రేటిట్ విచారించగా నేరం ఒప్పుకున్నారు. వెంటనే జరిమానాలు విధించగా అట్టి జరిమానాలు చెల్లించారు.

# రోడ్డు ప్రమాదంలో సొసైటీ డైరెక్టర్ దేవెండ్ల యాదగిరి మృతి

**- కేసు నమోదు చేసిన పోలీసులు**

**- నివాళులర్పించిన గ్రామస్తులు, రాజకీయ పక్షాల నాయకులు**

**- యాదగిరి మృతి తీరని లోటు**

**- సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, గుజ్జర్లపూడి రాంబాబు, డైరెక్టర్లు**



**కామేపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం జా స్తిపల్లి గ్రామానికి చెందిన సొసై టీ డైరెక్టర్ దేవెండ్ల యాదగిరి (53) శుక్రవారం ముచ్చర్ల రైతు వేదిక సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయప డి మృతి చెందాడు. అందుకు సంబంధించిన వివరములు ఎస్సై బి.సాయి కుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి. యాద గిరి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనికి వెళ్లి తిరిగి మోటార్ సైకి ల్ పై ఇంటికి వెళుతుండగా ఎదురుగా మోటార్ సైకిల్ పై వస్తున్న మద్దులపల్లి గ్రామా నికి చెందిన రెల్లా గోపాల్ రెడ్డి వేగంగా వచ్చి ఢీ కొట్టాడు. యా దగిరికి దీంతో తలకు వెనుక భాగంలో బలమైన గాయం కా వడంతో స్థానికులు 108 అం బులెన్స్ లో చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలియజే శారని తెలిపారు. ఈ సంఘట న వివరాలను పేర్కొంటూ మృతుని సోదరుడు వెంకట నారాయణ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. కాగా యాదగిరి రోడ్డు ప్రమా దంలో మృతి చెందడం పట్ల కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంత రావు, సొసైటీ సీఈవో గాదె నాగయ్య, సొసైటీ డైరెక్టర్లు, రైతులు, గ్రామస్తులు, ఉపాధి కూలీలు, ముఠామేస్త్రీలు, రాజకీయ పక్షాల నాయకులు తీవ్ర సంతాపాన్ని, వారి కుటుం బానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. యాదగిరి మృ తి తీరని లోటు అని వారి సేవ లు మరువలేనివని అన్నారు.





# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**నేలకొండపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:**

కోనాయిగూడెం గ్రామం వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని 20 ఏళ్ళ యువకుడు మృతి చెందాడు. రాజేశ్వరపురం నుంచి సదరు యువకుడు బైక్ పై నేలకొండపల్లి వైపుకు వస్తుండగా కోనాయిగూడెం గ్రామం వద్ద రోడ్డుప్రక్కన ఆగివున్న టిప్పర్ లారీని బలంగా ఢీకొట్టడంతో ఈప్రమాదం జరిగింది. ఈ సమాచారం తెలిసిన వెంటనే నేలకొండపల్లి పోలీసులు సంఘటనా స్థలంకు చేరుకుని విచారణ జరుపుతున్నారు.

## పేకాట ఆడుతున్న ఐదురుగు అరెస్టు

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలోని ఓ లాడ్జీలో పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు సీఐ ఎం.నాగరాజు ఆదేశాల మేరకు ఎస్సై స్వప్న తన బృందంతో వెళ్ళి అదుపులోకి తీసుకున్నారు. ఘటన స్థలం నుంచి రూ.10,500లు నగదు, 5 మొబైల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పట్టణ ఎస్సై బీ.రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**సారపాక ,ఏప్రిల్ 26 ,ప్రభాత వార్త:**



జమ్మూ కాశ్మీర్ లోని ఖిపహల్ గామ్‌లో మృతి చెందిన పర్యాటకుల ఆత్మ శాంతించాలని సారపాక ప్రధాన కూడలిలో శుక్రవారం యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు ఎడమ కంటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పర్యాటకుల పై జరిగిన ఉగ్రవాద దాడిలో అసువులు బాసిన పర్యాటకులకు అశ్రునయనాలతో శ్రద్ధాంజలి ఘటిస్తూ మరణించిన వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని కోరారు . టెర్రరిస్ట్ ముష్కరులను కఠినంగా శిక్షించాలని భారత్ పై దాడి చేయాలంటే వారిలో వణుకు పుట్టాలని కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ,హరీష్ యాదవ్, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దునుకు రాము, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సింప్లిసాయి, మండల యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం


**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్25 :**

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్స వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ నిషాంత్‌రావు మలేరియాపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్, వైద్యుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శాంతి ర్యాలీ

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్25 :**

జమ్మూకాశ్మీర్‌లో పౌరులపై జరిగిన ఉగ్రవాద దాడికి నిరసనగా మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో కొవ్వొత్తులతో శాంతిర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల, పట్టణ అధ్యక్షులు పీర్నాకి నవీన్, సామా శ్రీనివాసరెడ్డి, జీవరత్నం, లక్ష్మణ్, మధు, తరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీల హక్కుల కోసం పోరాడుదాం

**-కార్పోరేట్,పాలక శక్తుల దాడులను తిప్పికొడదాం**

**-ఏఐటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రదర్శన, సదస్సు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



అఖిలభారత ట్రైబల్ ఫోరం ఆధ్వర్యంలో అభ్యుదయ గిరిజన సంఘం భవన్‌లో జిల్లా స్థాయి సదస్సు జరిగింది. ఈ సదస్సుకు మోకాళ్ళ రమేష్ అధ్యక్షత వహించగా .. ఏఐటీఎఫ్ జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం ప్రధాన వక్తగా ప్రసంగించారు. రాజ్యాంగంలో చట్టాలలో గిరిజనులకు ఉన్న హక్కుల అమలు కోసం మరిన్ని హక్కులు, సౌకర్యాలను సాధించుటకు ట్రైబల్స్ అందరినీ ఐక్యం చేసి వాటి అమలు చేయించుటకు ఏఐటీఎఫ్ కృషి చేస్తుందని తెలిపారు. గిరిజన సమూహాల మధ్య ఉన్న తేడాలు లేదా విభేదాలను మిత్ర వైరుధ్యంగానే భావిస్తున్నామని, హిందుత్వ వాదులు, కార్పొరేట్ కంపెనీ యజమానులతో కుమ్మకు అయ్యి అడవిలోని ఖనిజాలంతో పాటు ఇతర సంపదలను దోచుకుపోతున్నారుని, ఎదురు తిరిగితే "కగార్"పేరుతో ఆడ, మగ తేడా లేకుండా పోచపోతలకు దిగుతున్నారని వాపోయారు. ఈ దుర్మార్గాలను నిలవరించాలంటే ట్రైబల్స్ అందరూ ఐక్యమై గిరిజన ఉద్యమాలను నిర్మించాలని అందకు ఏఐటీఎఫ్ బాధ్యతే తీసుకుంటుందని సత్యం తెలిపారు. ఏఐటీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ సుర్ణపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ 2022 అటవీ సంరక్షణ నియమాలను రద్దు చేయాలని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. గత ప్రభుత్వాలు చేసిన చట్టాలను రద్దు పరచి కార్పొరేటర్లకు దోచిపెట్టడమే బీజేపీ కర్తవ్యంగా ఎంచుకున్నదని 2022 నియమాలను రద్దు చేయకపోతే తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ పరిషత్ (జీఎస్‌పీ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ముర్ర వీరభద్రం మాట్లాడుతూ... గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని తెగలను ఓట్ల కోసం ఎస్టీ జాబితాలో చేర్చారని వారిని ఈ జాబితాల నుండి తొలగించాలని తెలిపారు. ఏఎఫ్‌టీఎఫ్ రాష్ట్ర నాయకులు జి.సక్రు మాట్లాడుతూ ... గిరిజన తెగల మధ్య ఉన్న మిత్ర వైరుధ్యాలను పరిష్కరించుకుంటూనే, గిరిజన తెగలకు శత్రువులైన కార్పొరేట్ కంపెనీలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉపాధ్యాయుడు వేట్ల శాంతన్ కుమార్ రెడ్డి, ఏఐటీఎఫ్ రాష్ట్ర నాయకుడు మోకాళ్ళ మురళీకృష్ణ,ఈసం కృష్ణ, జిల్లా నాయకులు బుద్రా, రాష్ట్ర నాయకులు చింత ఉదయ్, చింత రజిత, జిల్లా నాయకులు కుంజ భూద్ర, సున్నం భూలక్ష్మి, పెంటన్న, ఈసం కృష్ణ, చంద్రకళ, కొట్టెం రాధ, సురేష్ పాల్గొన్నారు.




## భద్రాచలం సీఐగా బాధ్యతలు చేపట్టిన నాగరాజు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణ పోలీసు స్టేషన్ సీఐగా మండేపల్లి నాగరాజు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కొత్తగూడెం స్పెషల్ బ్రాంచ్ సీఐగా విధులు నిర్వర్తిస్తున్న ఈయనను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు భద్రాచలం ఎస్‌హెచ్‌వోగా బదిలీ చేశారు. ముందుగా భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాగరాజుకు భద్రాచలం పట్టణ వాసులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణలో ప్రజల మన్ననలు పొందుతూ, క్రైం శాతాన్ని అరికట్టడంలో సీఐ నాగరాజు తన మార్క్ చూపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉగ్రవాదుల దాడికి వ్యతిరేకంగా కొవ్వొత్తులతో భద్రాచలంలో భారీ ర్యాలీ

**-పాల్గొన్న తాజా, మాజీ ఎమ్మెల్యేలు డా.తెల్లం వెంకట్రావు, పొదెం వీరయ్య, పార్టీ పార్టీల నేతలు**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



జమ్మూ కాశ్మీర్ లో పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన కాల్పులను నిరసిస్తూ, ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని కోరుతూ భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుంచి కుల మతాలకు అతీతంగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించినిరసన వ్యక్తం చేశారు. ఈ ర్యాలీ బ్రిడ్జి సెంటర్ సాగింది. అనంతరం ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన వారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్ల వెంకట్రావు, మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్యలు, సీపీయం పార్టీ నేత బాల నర్సా రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నేత మానే రామకృష్ణలు మాట్లాడుతూ ... అమాయక పర్యాటకులపై అత్యంత కర్కశంగా దొంగ చాటున ఉగ్రవాదులు దాడి చేయడం పిరికితనానికి నిదర్శనం అని ఉద్ఘటించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వాలు ఉగ్రవాన్ని కూకటివేళ్లతో అణచివేసే విధంగా కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని కోరారు. భారతదేశంలో ఉగ్రవాదులకు భయం కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## కామ్రేడ్ ముత్యాల సత్యనారాయణకు విప్లవ జోహార్లు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ప్రజా సమస్యలపై నిరంతర పోరాటయోధుడు కామ్రేడ్ ముత్యాల సత్యనారాయణ ఆశయాల సాధనల వెలుగులో ప్రయాణించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహా కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అన్నారు. కామ్రేడ్ ముత్యాల సత్యనారాయణ సంతాప సభ అంతిమయాత్ర శుక్రవారం మణుగూరు డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ జక్కుల రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గౌని నాగేశ్వరావు మాట్లాడుతూ కామ్రేడ్ ముత్యాలు సత్యనారాయణ 1980 నుండి విప్లవ విద్యార్థి రాజకీయాలకు ఆదర్శం ఐయి విప్లవోద్యమాలు నేటి వరకు ప్రయాణిస్తా ఉన్నాడని, బిపిఎల్ కాంట్రాక్టర్ల దోపిడిని అరికట్టడంలో ప్రధాన పాత్ర పోషించాడని అన్నారు. కామ్రేడ్ ముత్యాల సత్యనారాయణ ఈమధ్య కాలంలో మహమ్మరి క్యాన్సర్ రోగానికి గురై అనారోగ్యం పాలయ్యాడని, కామ్రేడ్ ముత్యాల సత్యనారాయణ మరణాన్ని విప్లవకార్ల శ్రేణులు ప్రజలు మరువలేకపోతున్నారన్నారు. అంతిమయాత్రకు అనేకమంది పాల్గొని నివాళులర్పించారు. అంతిమయాత్ర సంతాప సభలో మిత్రుడు సహచరుడు కామ్రేడ్ నల్లమోతు సురేష్ ముత్యాల సత్యనారాయణ 8గేయాలను పాడి వినిపించారు. కామ్రేడ్ ముత్యాల సత్యనారాయణ ఆశయాల సాధన వెలుగులో అందరు ప్రయాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు వైఎస్ రెడ్డి, రామకృష్ణ ప్రణయ్, ముసలి సతీష్, అరుణోదయ జిల్లా నాయకులు జక్కం కొండలరావు, కామ్రేడ్ ముత్యాల సత్యనారాయణ సహచరులు బ్రహ్మారెడ్డి, నల్లమోతు సురేష్ , తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ సభ ఏర్పాట్లు పరిశీలించిన భద్రాచలం నియోజకవర్గ నాయకులు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::



ఈనెల 27న వరంగల్‌లో టిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఏర్పాటుజరుగుతున్న తరుణంలో భద్రాచలం నియోజకవర్గం వచ్చే కార్యకర్తలకు కావాల్సినటువంటి సదుపాయాలు వారి పార్కింగ్ సౌకర్యాలను భద్రాచలం నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ పాల్గొన్న భద్రాచలం పార్టీ నాయకులు కార్యకర్తలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో.కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, తోటమళ్ళ బాలయోగి పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన వారికి సభ్యత్వాలు అందజేత

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలంలో ఇటీవల తెలుగుదేశం పార్టీ సభ్యులుగా చేరిన వారికి తెలుగుదేశం పార్టీ మహబూబాద్ పార్లమెంటు కమిటీ సభ్యులు కొడాలి శ్రీనివాస్ నివాసంలో రాష్ట్ర పార్టీ నుంచి వచ్చిన సభ్యత కార్డులను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా కొడాలి శ్రీనివాసన్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే భద్రాచలం అభివృద్ధి చెందిందని, భద్రాచలం కరకట్ట, రామాలయం అభివృద్ధి, భద్రాద్రి డివిజన్ వ్యాప్తంగా అనేక బ్రిడ్జిలు, ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమిక హెల్త్ సెంటర్లు వంటివి అభివృద్ధి జరిగాయని గుర్తు చేసుకున్నారు. రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గంలో అభివృద్ధి చేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కుంచాల రాజారాం, తాళ్లూరు చిట్టిబాబు, కొడాలి చంటి, పోటు వెంకటేశ్వర్లు, గున్నం రమేష్, నూతలపాటి దాసయ్య, పుచ్చకాయల రామకృష్ణ, మద్దుకూరు రమేష్ చంద్ర, సుబ్బారావు, రేపాక రాంబాబు, శ్రీకాంత్ చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపురంలో ఉచిత పశు వైద్య శిబిరం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం తూరుబాక పంచాయతీలోని రామకృష్ణాపురం గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని భద్రాచలం వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోనే మహమ్మారిగా మారిన బ్లడ్ ఫ్లు వ్యాధి బారినబడి పశువులు చని పోతున్నాయని, రాష్ట్రంలోనే ప్రతి మండలంలోని గ్రామాలలో ప్రభుత్వం ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహిస్తుందని, దీనిని రైతులు ఉపయోగించుకోవాలన్నారు, దుమ్ముగూడెం మండలంలోని రైతులందరూ ఈ వ్యాధి గురించి తెలుసుకోవాలన్నారు. అనంతరం పశువులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రజలందరూ ఈ మందులను పశువులకు వేసి ఆరోగ్యంగా చూసుకోవాలన్నారు. వెటర్నరీ డాక్టర్లు కూడా నిత్యం అందుబాటులో ఉంటారని, పశువులకు ఏదైనా వ్యాధి సోకితే వెటర్నరీ డాక్టర్లను సంప్రదించి పశువులకు చికిత్స చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బొల్లి శేఖర్ యాదవ్, భవనం కరుణాకర్ రెడ్డి, రైతులు, పశు వైద్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మలేరియాపై అవగాహన ర్యాలీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం దుమ్ముగూడెం, పర్ణశాల పీహెచ్‌సీల ఆధ్వర్యంలో మలేరియా వ్యాధిపై నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామగ్రామాన తిరుగుతూ ప్రజలకు మలేరియా వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పర్ణశాల పీహెచ్‌సీ వైద్యాధికారిణి డా.రేణుకారెడ్డి, దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి, పీహెచ్‌సీల సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.



## వరంగల్లో జరిగే బీఆర్ఎస్ రజితోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయండి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

వరంగల్లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజితోత్సవ బహిరంగ సభకు దుమ్ముగూడెం మండల బిఆర్‌యస్ పార్టీ యూత్ నాయకులు, కార్యకర్తలు, మండల యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు లంక శివ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా కోరారు. పార్టీ అధినేతకెసిఆర్ పార్టీని స్థాపించి 25 సంవత్సరాలు నిండిన సందర్భంగా రజితోత్సవ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగిందని, 27వ తేదీ ఆదివారం రోజున ఛలో వరంగల్ కార్యక్రమంకు కేటాయించిన బస్‌లు లేదా కారులలో దుమ్ముగూడెం మండలం నుంచి యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు.

## ఉగ్రవాదులది దేశ సమైక్యతను దెబ్బతీసే కుట్ర

- టెర్రరిస్టు మూలాలను సమూలంగా నిర్మూలించాలి
- ఉగ్రవాద అంతానికి సమైక్యంగా పోరాడుదాం
- జమ్మూ కశ్మీర్ ముమ్మాటికి భారత్‌తో అంతర్భాగమే
- ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో మానవహారంతో

నిరసన, మృతులకు నివాళి



కొత్తగూడెం, ఏప్రిల్ 25 – ప్రభాతవార్త:
పెహల్గాంలో జరిగిన పాక్ ప్రేరేపిత ఉగ్రదాడి భారతదేశ సమగ్రత, సమైక్యతను, మత సామరస్యాన్ని దెబ్బతీసే కుట్రని, ఈ కుట్రలను సమిష్టిగా తిప్పికొట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, ఉర్దూ ఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, ఆళ్ల మురళి అన్నారు. పెహల్గాంలో యాత్రికులపై జరిగిన టెర్రరిస్టుల దాడికి నిరసనగా, మృతులకు నివాళులర్పిస్తూ కొత్తగూడెం ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం రైల్వే స్టేషన్ సెంటర్లో మానవహారం నిర్మించి మృతులకు నివాళులర్పించిన అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ జమ్ముకాశ్మీర్ భారత భూభాగంలో అంతర్భాగమేనని, ఎప్పటికీ దేశం నుంచి వేరుచేయలేరన్నారు. కాశ్మీర్ సమస్యను ఆసరాగా చేసుకుని పాక్ ఉగ్రవాదులు అమాయక ప్రజలపై దాడులకు తెగబడటం దుర్మార్గమన్నారు. పెహల్గాంలో జరిగిన ఉగ్రదాడి అత్యంత హేయమని అన్నారు. నాడు బ్రిటిష్ దొరలను దేశంనుంచి వెళ్లగొట్టేందుకు కులమతాలకతీతంగా పోరాటం చేశామని, నేడు ఉగ్రవాదులను తరిమేందుకు పోరాడదామని, దేశ సమైక్యతకు పాటుపడదామని పిలుపునిచ్చారు. ఉగ్రవాదానికి మతం రంగు పులిమి దేశాన్ని విచ్ఛిన్నం చేయాలనే వారి ఆకాంక్షను నెరవేరనివ్వబోమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జేఏసీ ఉమర్ ఫరూక్, అబ్దుల్ రబ్, ఎండి షరీఫ్, ఎండి అబిద్, అమీర్ ఖాద్రి, జావేద్, ఎండి అయూబ్, అన్వర్, బాబు జానీ తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## చిన్నారి కుటుంబానికి రూ.30 వేలు ఆర్థిక సాయం

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 25 – ప్రభాతవార్త:



వేడి నీళ్లలో పడి తీవ్ర గాయాలపాలై ప్రాణాపాయ స్థితిలో ఉన్న చిన్నారికి "టిఎస్ఆర్ ట్రస్ట్" అధినేత తాండ్ర వెంకటేశ్వరరావు రూ.30 వేలు ఆర్థిక సాయం అందించారు. కొత్తగూడెం పట్టణంలోని రామవరం ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ కళ్యాణ్ పాసి, సబియానాజ్ దంపతుల నాలుగేళ్ల కుమార్తె క్రితిక ఈ ఏడాది జనవరిలో స్నానానికి తోడి ఉంచిన వేడి నీళ్ల బకెట్లో పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ పాపకు చికిత్స కోసం సుమారుగా రూ.5 లక్షల ఖర్చు అయింది. పాప తండ్రి కళ్యాణ్ పాసి ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అతనికి ఆర్థిక స్తోమత లేక పోవడం వలన పాపకు మెరుగైన వైద్యం అందించలేకపోతుండటంతో దాతలు సహాయం కోరడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పాల్వంచ పట్టణానికి చెందిన "టిఎస్ఆర్ ట్రస్ట్" అధినేత తాండ్ర వెంకటేశ్వరరావు గారు తన ట్రస్టు ద్వారా రూ.30 వేల రూపాయలను ఆ కుటుంబానికి ఇవ్వటం జరిగింది. శుక్రవారం "టిఎస్ఆర్ ట్రస్ట్" సభ్యులు రామవరం పాప ఇంటికి వెళ్లి తల్లిదండ్రులు కళ్యాణ్ పాసి, సబియా నాజ్ దంపతులకు రూ.30 వేల రూపాయల నగదు ట్రస్ట్ సభ్యులు తాండ్ర బుచ్చిబాబు, ములకలపల్లి మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు పుల్లారావు, ట్రస్టు సభ్యులు తాండ్ర నాగబాబు, మాజీ కౌన్సిలర్ తొగర రాజశేఖర్, తాండ్ర మణికంఠ, మారెడ్డ నరసింహారెడ్డి తదితరులు ఈ రోజు వారి నివాసానికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో రామవరంకు చెందిన పలువురు ఆటో డ్రైవర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉన్మాదం నశించాలి... మానవత్వం ప్రణమిల్లాలి

- మృతుల కుటుంబాలకే ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి
- తీవ్ర వాదులతో పోరాడి మరణించిన కశ్మీర్

యువకుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

- క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



రుద్రంపూర్, ఏప్రిల్ 25 – ప్రభాతవార్త:
జమ్మూ కాశ్మీర్ లో ని పహల్గాం లో టూరిస్టుల పై ఉగ్రవాదులు దాడి చేసి చంపడం దారుణం చాలా బాధాకరమైన విషయం .ఇలాంటి దారుణానికి కులం మతం తో ఎలాంటి సంబంధం లేదని, ఇలాంటి దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి రుద్రంపూర్ ముస్లిం పెద్దలు అన్నారు శుక్రవారం చుంచు పల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీ లోని మస్జిద్ ఎ ఖుబా ప్రత్యేక ప్రార్థన అనంతరం నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించారు అనంతరం వక్తలు మాట్లాడుతూ... చేతల ద్వారా, మాటల ద్వారా, ఆలోచన ద్వారా, ఎవరికైనా నష్టం కష్టం కలిగిస్తే మీరు విశ్వాసులే కారు అని ధర్మం చెప్తుందని, ద్వేషించే వారిని ప్రేమించమని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారని, మంచి చెడు ఒకటి కాదు అని చెడును అతి శ్రేష్టమైన మంచి ద్వారా తొలగించు, నీ ప్రాణ శత్రువు సైతం నీ ప్రాణ స్నేహితుడు అయిపోవడం మీరు గమనిస్తారు అని ఖురాన్ బోధిస్తుందన్నారు, అమాయకులను చంపమని ఇస్లాం ఏనాడూ ప్రోత్సాహించదని అన్నారు. ప్రతి మతం మంచిని మానవత్వాన్ని చాటి చెప్తుతుంది. ముక్కు పచ్చలారని నవ వధువుతో పాటు అమాయకులైన వారిని పొట్టన పెట్టుకున్న దుర్మార్గులను కఠినం గా శిక్షించాలి. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలి, అంతేకాకుండా ఉగ్రవాద కాల్పుల్లో మరణించిన కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని , ఉగ్రవాదులతో పోరాడి మరణించిన కాశ్మీర్ యువకుడి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు, స్వార్థ రాజకీయాలకు స్వస్తి పలికి కులమతాల మధ్య శాంతి సామరస్యం కోసం, కృషి చేయాలని ఉగ్రవాదానికి మతానికి ఎలాంటి సంబంధం ఉండదు. ఇలాంటి సంఘటనలను మానవతా వాదులందరు ఖండించాలని కోరారు .ఈ కార్యక్రమంలో మసీదు ప్రెసిడెంట్ అజీజ్ ఖాన్, ఐ ఎన్ టి సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, మొహమ్మద్ రఫీ, మొహమ్మద్ ఉమర్ ఫారూఖ్, షేక్ సోను భాయ్, మదర్ సాబ్, రహీం, మునవర్, షాహిద్, అజార్, రహీం, ఆలం, షమీమ్, సలీం, తాజ్, షమీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఎల్కతుర్తి సభాస్థలిని సందర్శన వనమా రాఘవ బృందం...

- ఎంపీ వద్దిరాజు ఆధ్వర్యంలో పర్యటించిన వనమా రాఘవ.
- ఈ నెల 27న జరిగే రజితోత్సవ సభకు భారీ

ఎత్తున తరలిరావాలి

- సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు

లేకుండా ఏర్పాట్లు.



కొత్తగూడెం, ఏప్రిల్ 25 – ప్రభాతవార్త:
ఈ నెల 27వ తేదీన వరంగల్ లోని ఎలుకతుర్తి ప్రాంతంలో జరగనున్న బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో జరుగుతున్న పార్టీ రజితోత్సవ బహిరంగ సభాస్థలిని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ నాయకులు వనమా రాఘవేంద్రరావు పరిశీలించారు. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులతో కలిసి శుక్రవారం మధ్యాహ్నం ఎల్కతుర్తి సభాస్థలిని సందర్శించారు. బీఆర్ఎస్ రజతోత్సవం సందర్భంగా ఈనెల 27వతేదీన జరిగే భారీ బహిరంగసభ కోసం కొనసాగుతున్న పనులను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్ రావు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్లు పర్యవేక్షిస్తున్నారు., జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి సభకు వాహనాలు వచ్చే మార్గం, వాటిని నిలిపి ఉంచే స్థలం, అనంతరం తిరిగి వెళ్లే రోడ్డు వివరాలను ఎంపీ రవిచంద్ర మ్యాప్ ద్వారా నాయకులు, సమన్వయకర్తలకు వివరించారు. మ్యాప్ ప్రతులను ఎంపీ వద్దిరాజు వారికి అందజేశారు



## కొత్తగూడెం స్పెషల్ మెజిస్ట్రేట్‌ను కలిసిన కొత్తగూడెం డీఎస్పీ



కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 25 – ప్రభాతవార్త:
కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లును శుక్రవారం కొత్తగూడెం డిఎస్పి మహమ్మద్ అబ్దుల్ రెహమాన్, వారి బృందము కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఎం.కరుణాకర్, టి.రమేష్ కుమార్, కె.శివప్రసాద్, రాయల వెంకటేశ్వరరావు ఇంద్రసేనారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు రమణారెడ్డి, రవి, చంద్రశేఖర్, రమాదేవి, జిల్లా న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామిశెట్టి రమేష్ పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గమ్ లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి హేయమైనది

**- రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 25 – ప్రభాతవార్త:

జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గమ్ ప్రాంతంలో పర్యటిస్తున్న భారత టూరిస్టులపై పాకిస్తాన్ కు చెందిన ఉగ్రవాదులు జరిపిన దాడి అత్యంత హేయమైనదని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడులకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాల్వంచ అంబేద్కర్ సెంటర్ లో శుక్రవారం రాత్రి నిరసన ర్యాలీ, బాధితుల ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పహాల్గమ్ లో పర్యాటకులపై ఉగ్రవాదుల అమానుష దాడి పాశవిక ఘటన అన్నారు. దేశంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. దాడులను ప్రోత్సహిస్తున్నవారిపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. దాడులకు నిరసనగా యావత్ భారత ప్రజలు నినదించాలని, మృతి చెందిన వారికి ఆత్మలకు శాంతి చేకూరేలా ప్రార్థనలు చేయాలనీ కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు



నూకల రంగారావు, కాంగ్రెస్ నాయకులూ ఎస్ఏ జలీల్, బాలినేని నాగేశ్వరరావు, సాదం రామకృష్ణ, బద్ది కిషోర్, కాల్వ భాస్కర్ రావు, పైడిపల్లి మహేష్, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, చాంద్ పాషా, బండి నాగరాజు, గణేష్, సుమన్ నాయక్, రాములు నాయక్, పులి సత్యనారాయణ, దారా చిరంజీవి, సందు ప్రభాకర్, కాపా శ్రీను, చౌగాని పాపారావు, అబ్దుల్, భూక్యా గిరి ప్రసాద్, డిష్ నాగేశ్వరరావు, బాలు, అజిత్, తదితరులు పాల్గొన్నారు.




## ఉగ్రవాదులను ఉరితీయాల్సిందే

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 25 – ప్రభాతవార్త:



పాల్వంచ జమా మస్జిద్ కమిటీశుక్రవారం పాల్వంచ జమా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో పహెల్గాం ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మస్జిద్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ... మనిషిని చంపమని ఏ ధర్మమూ చెప్పదని అలా కాదని మనుషుల్ని ఎవరైతే హతమారుస్తారో వారు ఇస్లాం ధర్మ వ్యతిరేకులని వారిని అల్లా క్షమించడని అమాయకమైన ప్రజలపై దాడి చేసి హతమార్చిన ఉగ్రవాదులను ముమ్మాటికి బహిరంగంగా ఉరి తీయాల్సిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జమా మస్జిద్ కమిటీ అధ్యక్షులు ఫయాజుల్ హస్సన్, కార్యదర్శి ఇబ్రహీం ఖురేషి,ఖాజా అహ్మద్,అక్బర్, మస్తాన్ ఖురేషి,ఫక్రుద్దీన్,రహీమ్, ఫారూఖ్ ,హస్ను ,మత గురువులు మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం ద్వారా రైతుల సమస్యలు పరిష్కారం

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

చంద్రుగొండ ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని శ్రీ. ఫంక్షన్ హాల నందు శుక్రవారం ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం అవగహన సదస్సులో ..జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించినారు వేదికపై ఏర్పాటు చేసిన ఎల్ఈడి లో భారతి చట్టం లాభాలను ఎల్ఈడి ద్వారా ప్రజలకు అర్థమయ్యేలా . మాట్లాడుతూ ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని, వాటి ద్వారా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని ఇప్పుడు అలాంటి సమస్యలు తలేత్తకుండా రైతుల సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చినట్లు తెలిపారు. ధరణి వల్ల పేద రైతులకు న్యాయం జరగలేదని కేవలం భూస్వాములకే లాభం జరిగిందన్నారు.ఇప్పుడు పేద రైతులకు న్యాయం జరిగే విధంగా అత్యంత పారదర్శకంగా రైతుల సమస్యల పరిష్కారానికి ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. భూ విస్తీర్ణంలో మార్పులు, మిస్సింగ్ సర్వే నంబర్, సవరణలు వంటి ప్రతి సమస్యకి మీ సేవ ద్వారా కాకుండా స్వయంగా దరఖాస్తు చేసుకునేలా భూ భారతి పోర్టల్ రూపొందించినట్లు తెలిపారు. ప్రతి వ్యక్తి ఆధార్ ఉన్నట్లుగా ప్రతి భూమికి భూదార్ అనే కార్డు ఇచ్చి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్ ని భూ భారతి పోర్టల్ లో అప్‌డేట్ చేయనున్నట్లు చెప్పారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు



పరిష్కారం భూభారతి చట్టం ద్వారా పొందవచ్చన్నారు. ఏది జరిగిన ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు ఎలాంటి అన్యాయం జరగకుండా 170 ఆక్ట్ కు అనుగుణంగా భూదారు ద్వారా సేవలు అందించునున్నాయి అన్నారు గతంలో లాగా విషయంలో సివిల్ కోర్టు ద్వారా మాత్రమే పరిష్కారం ఉండేది కోర్టు అంటే రైతుకి సమయం ఉండదు కాబట్టి ద్వారా ఆర్డిఓ వద్ద పరిష్కారం చేసుకునే వెసులుబాటు కల్పించారు అన్నారు అలానే ఎవరైనా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుంటే ఆ భూమిని తొలగించే అవకాశం అధికారులకు ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు తహసీల్దార్ సంధ్యారాణి , ఎంపీడీఓ బయ్యారావు అశోక్ ఏవో అజయ్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొజ్జ నాయక్ సారేపల్లి శేఖర్ ఉపతల ఏడుకొండలు వివిధ పార్టీల మండల నాయకులు రైతులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం..

**- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్**

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 25 – ప్రభాతవార్త:

పాల్వంచ సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో. జమ్మూ కాశ్మీర్ పేహాల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాద దాడులను ఖండిస్తూ అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. సీఐటీయూ పట్టణ కన్వీనర్ కే. సత్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్ మాట్లాడుతూ... కాశ్మీర్లో తీవ్రవాదం అనేది ఉండదు ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తారు. ఇతర ప్రాంతాల వారు పెట్టుబడిని బట్టి వ్యాపారాలు చేస్తారు. స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు బాగా మెరుగుపడతాయి అని ఆర్టికల్ 370 రద్దు తర్వాత ప్రధాని మోడీ కేంద్ర హోం మంత్రి అమీషా ప్రగల్ బాలు పలికారు ఇప్పుడేమైంది. జమ్మూ కాశ్మీర్లో ఉగ్రదా డి యావత్ భారతావని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది తెల్లటి మంచు కొండల్ని ఎర్రటి రక్త ప్రవాహంలో ముంచింది పచ్చని పర్వతాల మధ్య విహరిస్తున్న పర్యాటకులపై విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 28 మంది కోల్పోయారు. ఈ దాడి తామే చేసామని జంకు లేకుండా అక్కడ ఉన్న ఉగ్రవాద సంస్థలు చెప్తున్నాయి పెద్ద నోట్ల రద్దు సమయంలో నల్లధనాన్ని ఎదిగి తీస్తామని ఉగ్రవాదులకు నిధులను దక్కకుండా చేస్తానని నకిలీ కరెన్సీ సమస్యలను పరిష్కరిస్తానని అవినీతి నిర్మూలన చేస్తానని హామీ ఇచ్చారు అవినీతి ప్రక్షాళనకు తీసుకున్న చర్యలేమి లేవు ఇక ఉగ్రవాదుల్ని పోసిస్తున్నది నకిలీ కరెన్సీ అని దాన్ని అడ్డుకోవడానికి పెద్ద నోట్ల రద్దు అని చెప్పిన మోడీ దాన్ని అరికట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందారు గుజరాత్ మోడల్గా చెప్పబడే రాష్ట్రంలోనే నకిలీ కరెన్సీ కేసులు ఎక్కువగా నమోదవడం అక్కడి నుంచే వివిధ రాష్ట్రాలకు నకిలీ నోట్లు చేరడం అనేక అనుమానాలకు తావిస్తుంది ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలే సమస్యలు తీర్చకపోతే ఎవరు తీరుస్తారు జమ్మూ కాశ్మీర్ భవిష్యత్తు రాష్ట్ర రక్షణకు ఏం చర్యలు తీసుకోబోతున్న రనేది కీలకం దానిపై కేంద్రం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ కే సత్య. గట్టయ్య రాములు రాజు నాగేశ్వరరావు నరేష్ నాగుల మీరా కుమార్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## ఉగ్రవాదంపై సీపీఐ ఉవ్వెత్తున నిరసన

- **దేశ పౌరులపై హత్యాకాండ పిరికిపంద చర్య**
- **ఉగ్రవాదాన్ని అంతం చేసే చర్యలు చేపట్టాలి**
- **టెర్రరిస్టుల దాడికి కేంద్రమే బాధ్యత వహించాలి**
- **సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

కొత్తగూడెం, ఏప్రిల్ 25 – ప్రభాతవార్త:



జమ్ముకాశ్మీర్ పెహాల్గామ్ పర్యాటక ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ నుంచి బస్టాండు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్తూపం వద్ద ఉగ్రదాడిని కండిస్తూ మానవహారం నిర్మించి నినాదాలు చేశారు, మృతులకు శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ ఉగ్రవాదులు దేశపౌరులపై జరిగిపిన జరిపిన దాడి, హత్యాకాండ పిరికిపంద చర్యని, ఈ చర్యను భారత పౌరసమాజం సహించబోదన్నారు.




ఉగ్రవాదానికి మతం ఉండదని, పహల్గామ్లో హిందూ, ముస్లిం అనే తేడా లేకుండా చంపేశారని, అత్యంత ఘోరమైన మరణహోమాన్ని కూడా రాజకీయ లబ్ది కోసం వాడుకోవాలని చూసే దుర్మార్గుల పన్నాగాలను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. వారం రోజుల క్రితమే పాకిస్తాన్ సైన్యాధికారు, ఉగ్రవాద కమాండర్ రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నప్పటికీ వాటిని పసిగట్టడంలో కేంద్ర బలగాలు, ప్రభుత్వం ఎందుకు ఫైఫల్యం చెందారో దేశ ప్రజలకు బిజెపి ప్రభుత్వం సమాధానం చెప్పాలని, ఇంటెలిజెన్స్ సంస్థ దాడుల విషయాన్ని ముందే కేంద్రానికి , ఈ దాడికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. కేంద్రప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కె సారయ్య, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, మునిగడప వెంకటేశ్వర్లు ఎస్ కె ఫహీమ్, పాలమూరి శ్రీనివాస్, పట్టణ పార్టీ, ప్రజా సంఘాల నాయకులు ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, గొనె మని, మాతంగి లింగయ్య, నూనావత్ గోవిందు, ఖయూమ్, జాకబ్, గుత్తుల శ్రీనివాస్, దాట్ల శ్రావణ్, రాంజీ, గొనె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్‌ను సందర్శించిన డీఎంహెచ్‌వో డాక్టర్ జయలక్ష్మి

**కొత్తగూడెం, ఏప్రిల్ 25 – ప్రభాతవార్త:**

జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డీఎంహెచ్‌వో డాక్టర్ జయలక్ష్మి తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్‌ను సందర్శించారు. ఈ సందర్శనలో నమూనా సేకరణ ప్రక్రియలను మెరుగుపరచడం, మొత్తం సేవా సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు. హబ్‌లో మొత్తం 134 పరీక్షలు నిర్వహించబడుతున్నాయని డాక్టర్ జయలక్ష్మి గుర్తించారు మరియు అల్ట్రాసౌండ్ స్కానింగ్ సేవల పనితీరును నిశితంగా పరిశీలించారు. పాలియేటివ్ కేర్ సేవల స్థితి మరియు డెలివరీని కూడా ఆమె సమీక్షించారు. నాన్‌కమ్యూనికబుల్ డిసీజెస్ ఎన్‌సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మధువరన్ తనిఖీ సమయంలో ఆమెతో పాటు ఉన్నారు.






## ఉగ్రవాదాన్ని తుదముట్టించాలి

- కొత్తగూడెం పౌర సమాజం ఆధ్వర్యంలో నిరసన దీక్ష
- పాకిస్తాన్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా మిన్నంటిన నిరసనలు
- మేం తలచుకుంటే పాకిస్తాన్ రూపురేఖలు కూడ మిగలవు
- ఉగ్రవాదులకు కాంగ్రెస్ నేతల వార్నింగ్



**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 25 – ప్రభాతవార్త:**

ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని, ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ నేతలు అన్నారు. భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెం రైల్వే స్టేషన్ సెంటర్ లో కాశ్మీర్‌లో పాక్ ప్రేరేపిత మత ఛాందస ఉగ్రవాదుల దాడిలో అశువులు బాసిన అమాయక పర్యాటకులకు కొత్తగూడెం పౌర సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన దీక్ష కార్యక్రమంలో పాల్గొని నివాళులార్పించి, పాకిస్తాన్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పహిల్గమ్ ఘటనలో ఉగ్రవాదుల చేతిలో మృతి చెందిన కుటుంబాలకు శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, జెవిఎస్ చౌదరి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మాట్లాడుతూ ఈ దారుణానికి పాల్పడిన వారిని, కుట్ర పన్నిన వారిని బయటకు లాగి తగిన గుణపాఠం చెప్పాలని పహల్గాం ఉగ్రదాడి ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదులు, వారి వెనుక ఉన్న శక్తులను విడిచిపెట్టకూడదని, ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడే వారికి త్వరలో గట్టి సమాధానమిచ్చి ఉగ్రవాదాన్ని తుదముట్టించాలన్నారు. ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని, భారత్ అతి పురాతన దేశమని, ఉగ్రవాదానికి భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. దేశ ప్రజలు ఈ సమయంలో ఉగ్రబాధిత కుటుంబాలకు సంఘీభావంగా అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. అత్యంత పాషవికంగా మతం ఏంటో అడిగి మరీ భారత ప్రజలను కాల్చి చంపడం హేయమైన చర్య అని అభివర్ణించారు. ముఖ్యంగా ఉగ్రవాదులు పర్యాటకుల వస్త్రాలు విప్పి వారు ఏ మతం వారు గుర్తించి మరి వేటాడి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపుడి శేఖర్, కెకె శ్రీనివాస్, పోస్టాఫీస్ వాసు, బాల పాసి, పూనెం శ్రీనివాస్, మైనారిటీ నాయకులు గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

**బోనకల్, ప్రభాతవార్త :**



తాసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి లను తాసిల్దార్ అని శెట్టి పున్నం చందర్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు ఆత్మ కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు చేతుల మీదుగా వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది అయితే గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కనీసం సంవత్సరం నుండి 14 15 నెలల వరకు కూడా కళ్యాణం చెక్కులు వచ్చేవి కావు కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు ఐదు నెలలకే కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుంది తెలియజేశారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకుడు బద్రునాయక్ బోనకల్ మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు జనప్రియ కుమార్ వివిధ గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పర్యాటకులపై ఉగ్రదాడి అమానవీయం

- కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి
- కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కోనేరు చిన్ని



**కొత్తగూడెం, ఏప్రిల్ 25 – ప్రభాతవార్త:**

భారత పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడులకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఎంజీరోడ్ రైల్వే స్టేషన్ వద్ద శుక్రవారం రాత్రి నిరసన ర్యాలీ, బాధితుల ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కోనేరు చిన్ని మాట్లాడుతూ... కాశ్మీర్ లో తీవ్రవాథం అనేది ఉండదు ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తారు ఇతర ప్రాంతాల వారు పెట్టుబడిని బట్టి వ్యాపారాలు చేస్తారు స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు బాగా మెరుగుపడతాయి అని ఆర్టికల్ 370 రద్దు తర్వాత ప్రధాని మోడీ కేంద్ర హోం మంత్రి అమీత్‌షా ప్రగల్బాలు పలికారు. ఇప్పుడేమైంది జమ్మూ కాశ్మీర్లో ఉగ్రదా డి యావత్ భారతావని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది తెల్లటి మంచు కొండల్ని ఎర్రటి రక్త ప్రవాహంలో ముంచింది పచ్చని పర్వతాల మధ్య విహరిస్తున్న పర్యాటకులపై విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 28 మంది కోల్పోయారు ఈ దాడి తామే చేసామని జంకు లేకుండా అక్కడ ఉన్న ఉగ్రవాద సంస్థలు చెప్తున్నాయి. పెద్ద నోట్ల రద్దు సమయంలో నల్లధనాన్ని ఎదిగి తీస్తామని ఉగ్రవాదులకు నిధులను దక్కకుండా చేస్తానని నకిలీ కరెన్సీ సమస్యలను పరిష్కరిస్తానని అవినీతి నిర్మూలన చేస్తానని హామీ ఇచ్చారు. అవినీతి ప్రక్షాళనకు తీసుకున్న చర్యలేమి లేవు ఇక ఉగ్రవాదుల్ని పోసిస్తున్నది నకిలీ కరెన్సీ అని దాన్ని అడ్డుకోవడానికి పెద్ద నోట్ల రద్దు అని చెప్పిన మోడీ దాన్ని అరికట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలే సమస్యలు తీర్చకపోతే ఎవరు తీరుస్తారు జమ్మూ కాశ్మీర్ భవిష్యత్తు రాష్ట్ర రక్షణకు ఏం చర్యలు తీసుకోబోతున్న రనేది కీలకం దానిపై కేంద్రం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పల్లపోతు వాసు, చీకటి కార్తీక్, తోట దేవీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## మేడే లోపు జీతాలు పెంచాలి....

- సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సిఐటియు నాయకులు డి వీరన్న, భూక్య రమేష్.

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 25 – ప్రభాతవార్త:**



సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచాలని కోలిండియా జీతాలు అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో సింగరేణి పని ప్రాంతాల వద్ద విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు డి వీరన్న భూక్య రమేష్ మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి జీతాల పెంపుదల కోసం దశల వారి పోరాటాలు చేస్తున్నామని జీతాల పెంపుదల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు త్వరలోనే పెంచుతామని సింగరేణి సీ అండ్ ఎం డి బలరాం నాయక్ యూనియన్ నాయకులకు హామీ ఇచ్చిన సంగతిని మరిచాలని ఇప్పటికైనా సింగరేణి కాంట్రాక్టు కార్మికులు జీతాలు పెంచే విధంగా మేడే సందర్భంగా ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు మేడేలోపు జీతాలు పెంచకపోతే తదనంతరం అన్ని యూనియన్ల తో కలుపుకొని పోరాటం ఉధృతంగా కొనసాగిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం గుగులోతు సక్రం నాయకులు భాస్కర్ రాజేష్ సంజీవ్ పద్మ బన్ను తదితరులు పాల్గొన్నారు

## ఉగ్ర దాడికి నిరసనగా ఐఎంఏ, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, పట్టణ వ్యాపారస్తుల ర్యాలీ

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 25 – ప్రభాతవార్త:**

పహాల్గం లో జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా ఈరోజు కొత్తగూడెం పట్టణంలో కొత్తగూడెం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ , లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్ , పట్టణ వ్యాపార ప్రముఖులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ ఆధ్వర్యంలో జరిగిన సంఘీభావ ర్యాలీ. ఓల్డ్ బస్ డిపో నుండి ప్రారంభమైన ర్యాలీ గణేష్ టెంపుల్, రైతు మార్కెట్, ప్రధాన రహదారి గుండా ఉగ్రవాద చర్యలకు వ్యతిరేకంగా నినాదాలతో రైల్వే స్టేషన్ సెంటర్లోని మహాత్మా గాంధీ విగ్రహం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలెక్ట్ డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఉగ్రవాద దాడి హేయమైన చర్యని దీనిని అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని. భారతదేశ ఐకమత్యాన్ని చాటాల్సిన అవసరం ఉందని భారత ప్రభుత్వం ఉగ్రదాడిలో పాల్గొనీ అమాయక ప్రజల ప్రాణాలను బలిగొన్న వారిని అతి త్వరలోనే తుదమట్టించాలని దేశ రక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని కుల మతాలకతీతంగా భారత ప్రజలు ఐకమత్యంతో ముందుకు కొనసాగాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన ర్యాలీలో కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి లయన్ కోనేరు పూర్ణ చందర్ రావు , డాక్టర్లు ఐ ఏం ఏ అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ ప్రసాద్, ముక్కంటేశ్వర రావు , కోశాధికారి ప్రవీణ్ , రంగారావు , రమేష్ బాబు , నాగరాజు , భూపతి రావు , బాబూరావు, బి ఎస్ రావు లయన్ లీడర్స్ షేక్ దస్తగిరి, లగడపాటి రమేష్, సక్రూ, బాలు, సిపిఐ జమలయ్య, బిజేపీ రంగా కిరణ్, వసుంధర శంకర్ బాబు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కోడుమూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మీకు దండం పెడతాం సారు మాకు రోడ్డు వెయ్యండి

-శ్రీరాంపురం ఎస్టీ కాలనీ గిరిజనులు

-రోడ్డు లేక గతంలో సమయానికి వైద్యం అందక ఎన్నో ప్రాణాలు పోయినాయి

-మాపై దయ చూపండి



సారపాక /బూర్గంపహాడ్, ఏప్రిల్ 26 ,ప్రభాతవార్త:

సారపాక గ్రామపంచాయతీ పరిధిలో గల శ్రీరామ్ పురం ఎస్టీ కాలనీలో మీకు దండం పెడతాము సారు మాకు రోడ్డు వేయండి అంటూ రెండు చేతులు జోడించి చిన్నపిల్లలు మొదలుకొని పండు ముసలి వరకు శ్రీరాంపురం ఎస్టీ కాలనీ గిరిజనులు అధికారులను వేడుకుంటున్నారు. వర్షాకాలం వస్తే ఎన్ని ప్రాణాలు పోతాయో అర్థం కాని పరిస్థితిలో గిరిజన బిడ్డలు ఆనాయకుడు వస్తే చేస్తాడు ఈ నాయకుడు వస్తే చేస్తాడు అని ఓట్లు వేసాము ఇంతవరకు మా గ్రామానికి ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస మౌలిక వసతులు లేవని కరెంటు లేదు మంచినీళ్ల కనెక్షన్లు లేవు , కాలనీలో చిన్న పిల్లలు సుమారు 60 నుంచి 70 మంది ఉన్నారు వారికి స్కూల్ లేదు సరైన రోడ్డు లేదు ఇప్పటివరకు ఎంతో మంది అధికారులకు, నాయకులకు దరఖాస్తులు ఇస్తూ నే ఉన్నామని కనీసం ఏ అధికారులు ,నాయకులు మాపై దయ చూపలేదు వర్షాకాలంలో ఎవరికైనా ఆరోగ్యం బాగా లేదంటే సరైన రోడ్డు మార్గం లేక కావిడి కట్టుకొని తీసుకొని వెళ్లాల్సిన పరిస్థితి అలా ఎంతోమందిని తీసుకు వెళ్ళాము కొందరు ప్రాణాలతో తిరిగివచ్చారు మరికొందరు తిరిగిరాని



లోకాలకు వెళ్లారు మాపై దయచూపి మాకు రోడ్డు వేయించాలని పిల్లలు మొదలుకొని పండు ముసలి వరకు అందరు కలిసి రెండు చేతులు జోడించి వేడుకుంటున్నారు. రోడ్డు లేక గతంలో సమయానికి వైద్యం అందక ఎన్నో ప్రాణాలు పోయాయి కరెంటు లేక గత సంవత్సరం పాము కరిచి ఒక మహిళ చనిపోయారు ,ముగ్గురు చిన్న పిల్లలు ఆరోగ్యం బాగాలేక సమయానికి హాస్పటల్ కి వెళ్లలేక మార్గం మధ్యలోనే చనిపోయారు అని వాపోయారు. కనీసం ఇప్పుడైనా వర్షాకాలం రాకముందే తమ కాలనీకి గ్రావెల్ రోడ్డు వేయించాలని వేడుకున్నారు. గతంలో రోడ్డు వచ్చిందని హడావుడి చేసి ఐటీడీఏ పీవో మా ఎస్టీ కాలనీకి వస్తున్నారని అటు ఫారెస్ట్ అధికారులు, మండల అధికారులు అందరూ రోడ్డు దాకా వచ్చి ఐటీడీఏ పీవో ఎలక్షన్ కోడ్ ఉంది తర్వాత వస్తాను అని వెనుతిరిగి వెళ్లారని తెలిపారు. ఎలక్షన్ కోడ్ ముగిసిన వెంటనే మీ ఎస్ టి కాలనీకి రోడ్డు వేయిస్తామని అలాగే బాల వెలుగు స్కూలు, అంగనవాడి స్కూల్ కచ్చితంగా కట్టిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇంతవరకు ఏ అధికారులు ఏ నాయకులు తమ ఎస్టీ కాలనీలో ఎటువంటి సౌకర్యాలు కల్పించకపోవడం చాలా బాధాకరమని ఇకనైనా ఉన్నత అధికారులు నాయకులు చొరవ తీసుకొని రోడ్డు, కరెంటు, మంచినీటి సదుపాయం, స్కూలు, అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని చిన్నారులు వేడుకున్నారు. సంబంధిత అధికారులు చొరవ చూపి వారికి మౌలిక వసతులు కల్పించాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

# క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయుటకు సన్నాహాలు

-ఐటిడిఏ పీవో బి.రాహుల్



భద్రాచలం, ప్రభాతవార్త :

వివిధ క్రీడలలో ప్రావీణ్యం ఉండి సరైన క్రీడా స్థలాలు లేక యువతీ యువకులు క్రీడల పట్ల మక్కువ చూపలేకపోతున్నారని తప్పనిసరిగా భద్రాచలం పట్టణంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం భద్రాచలం పట్టణంలోని సుందరయ్య నగర్ లోని డి ఆర్ సి సి పక్కన ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాల నుంచి మొదలుకొని పల్లెల వరకు ఎక్కడ చూసినా ఖాళీగా ఉన్న ప్రదేశాలలో పిల్లలు సరదాగా ఆటలాడుకుంటూ కనిపిస్తారని, కానీ భద్రాచలంలో క్రీడల పట్ల ఆసక్తి ఉన్న యువతీ యువకులు చాలామంది ఉన్నా వారు ఆటలు



ఆడుకోవడానికి సరైన క్రీడా ప్రాంగణాలు లేకపోవడం వలన ఎంతోమంది క్రీడాకారులు నిరుత్సాహానికి గురి అవుతున్నారని అన్నారు. క్రీడాకారులను దృష్టిలో పెట్టుకొని సుందరయ్య నగర్ లో ఉన్న 5 ఎకరాల ప్రభుత్వ భూమిని క్రీడా ప్రాంగణానికి అనువుగా ఉన్నది లేనిది సంబంధిత రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకొని తప్పనిసరిగా స్టేడియం ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అనంతరం సుందరయ్య నగరంలోని ఇందిరమ్మ కాలనీ సందర్శించి, సొంత భూమి ఉండి ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకుంటే ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం పొందవచ్చని అన్నారు. అనంతరం భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో ఉన్న ఆదివాసి గిరిజనుల మహనీయుల విగ్రహాలకు ఏమైనా మరమ్మత్తులు ఉంటే దానికి సంబంధించిన ప్రతిపాదనలు తయారుచేసి తనకు సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ హరీష్, తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ నరసింహారావు, ఏ ఈ శివ, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ఖండించిన ముస్లింలు

సారపాక, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:



పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక మస్జిదే దావత్ ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. శుక్రవారం జుమ్మా నమాజ్ అనంతరం మసీదు నుండి సారపాక ప్రధాన కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు..ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ సభ్యులు షేక్ అబ్దుల్ సలీం, మహమ్మద్ ఖాన్ లు మాట్లాడుతూ కశ్మీర్‌లో ఉగ్రవాదుల అమానుష దాడి పిరికిపందల చర్య, ఇది మానవత్వంపై జరిగిన దాడిగా భారత ముస్లిం సమాజం భావిస్తుందన్నారు ఈ దుర్ఘటనలో మృతుల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించామని అన్నారు. ర్యాలీ ద్వారా భిన్నత్వంలో ఏకత్వం అనే పవిత్రమైన భావనతో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోంది అని అన్నారు. ఈ టెర్రరిస్ట్ల దాడులు మా ఉక్కు సంకల్పాన్ని చెదరగొట్టలేరు అన్నారు .ఈ దారుణ ఘటనలో మరణించిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు కమిటీ సభ్యులు రసూల్ , గుల్ మొహమ్మద్, సలీం, బాబా,కాసింసాబ్,సాబీర్ పాషా, మహబూబ్, అంజద్, రెహమాన్ షరీఫ్, షేక్ మీరా, షారుక్, ఇబ్రహీం, సెలార్ పాషా, సౌకత్, ఖలీల్, తముల్ ఖాన్, రహమత్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# పహల్గాం దాడికి నిరసన తెలిపిన భద్రాద్రి దేవస్థాన ఉద్యోగ కమిటీ

భద్రాచలం, ప్రభాతవార్త :

జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాదులు జరిపిన కాల్పులకు వ్యతిరేకంగా శుక్రవారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ఉద్యోగ సంక్షేమ సంఘం కమిటీ ఆధ్వర్యంలో సీఆర్‌వో కార్యాలయం నందు ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలియజేశారు. శత్రు దేశాలకు సద్బుద్ధి కలగాలని, హిందూ ఐక్యత వర్ధిల్లాలని, భారతదేశం సుభిక్షంగా ఉండాలని, హిందూ ధర్మం వర్ధిల్లాలని, భారత ఐక్యత వర్ధిల్లాలని, ఉగ్రవాదం సమూలంగా నశించాలంటూ నినాదాలు చేశారు. అనంతరం దేశం సుభిక్షం కోసం దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ అధ్యక్షుడు అన్నెం శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు అమరవాది శేషం గోపాలాచార్యులు, రవికుమార్‌శర్మ, గౌరవ అధ్యక్షులు వి.శ్రావణ్‌కుమార్, జీ.మురళీకృష్ణమాచార్యులు, వి.రవీంద్రనాథ్, ఎస్.భవాని రామకృష్ణ, గౌరవ సలహాదారులు కే.ఈ.స్థలశాయి, దేవస్థాన పర్యవేక్షకుడు మనిగంటి రమేష్, ఎస్పీఎఫ్ హెడ్‌కానిస్టేబుల్ గుంజా శ్రీనివాస్, ఉద్యోగులు వెంకటేశ్వర్లు, వేదపండితులు, దేవస్థాన ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు అమరవాది మధుసూదన్ ఆచార్యులు.. ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీక, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# మ్యూజియంను మరింత ప్రాచుర్యంలోకి తేవడానికి రెవెన్యూ అధికారుల సహకారం తప్పనిసరి

భద్రాచలం, ప్రభాతవార్త :

ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం ప్రారంభమైన నాటి నుండి రోజురోజుకీ సందర్శకుల తాకిడి పెరుగుతున్నదని, మ్యూజియంను మరింత ప్రాచుర్యంలోకి తేవడానికి రెవెన్యూ అధికారుల సహకారం తప్పనిసరిగా ఉండాలని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. శుక్రవారం ఐటిడిఏ మ్యూజియంకు సంబంధించిన స్టిక్కర్లను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని ఆర్డీవో ఛాంబర్ లో ఆర్డీవో దామోదర్ రావు తో కలిసి రెవెన్యూ అధికారుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్, జేడీఎం హరికృష్ణ, సబ్ కలెక్టర్ కార్యాలయం తదితరులు పాల్గొన్నారు.



# డి ఎం అండ్ హెచ్ ఓ ఆకస్మిక తనిఖీలు

## ప్రైవేటు హాస్పిటల్స్ డయాగ్నిక్ సెంటర్ల పై నిఘా

ఖమ్మం ఏప్రిల్ 25, ప్రభాత వార్త: జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.కళావతి బాయి ఖమ్మంలోని పలు ప్రైవేట్ హాస్పిటల్, డయాగ్నిక్ సెంటర్ల పై ఆకస్మిక తనిఖీలు చేశారు. ప్రవేట్ హాస్పిటల్స్ పై వస్తున్న తీవ్ర ఆరోపణల నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తనిఖీ లా బాట పట్టారు. తనిఖీలలో భాగంగా డీప్యూటీ డి.ఎం.ఎచ్.ఓ.





డాక్టర్ సైదులు, పిఓ డాక్టర్ వెంకట రమణ తో కలసి సురక్ష ఆసుపత్రి, సత్య డయాగ్నిక్ సెంటర్ తో పాటు మరికొన్ని హాస్పిటల్స్ లో తనిఖీలు చేశారు. సత్య డయాగ్నిక్ సెంటర్ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండటంతో సంబంధిత నిర్వాహకులను తీవ్రస్థాయిలో హెచ్చరించారు. నిబంధనలకు లోబడి నేర్చుకోవాలని లేకుంటే తాము ఇచ్చే నోటీస్ కు జవాబుజారిగా ఉండాలని లేని పక్షంలో తదుపరి చర్యలు తప్పవని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కళావతి బాయి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సైదులు హెచ్చరించారు. ముందుగా ఓ.పి., ఐ.పి. రిజిసర్లు చెక్ చేసి ఫీజులు ఎంత వసూలు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు అనంతరం అపరేషన్ థియేటర్, వార్డులను పరిశీలించారు. రోగులకు అందించిన సేవలను అడిగి తెలుసుకొన్నారు. ఆసుపత్రి కి అన్ని అనుమతులను పరిశీలించి స్టాఫ్ వివరాలు ఎప్పటికప్పుడు ఆఫీస్ కు తెలియచేయాలని ఆదేశించారు. జిల్లా లో అన్ని ఆసుపత్రులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ లేకుండా నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మరల వస్తానని అప్పటివరకు అన్ని విభాగాలు, రిజిస్టర్లు, ల్యాబ్, పద్ధతి ప్రకారం ఉంచాలని లేకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామని చెప్పారు. అన్ని వివరాలతో నోటీసు పంపుతామని రెండు రోజులలో వివరణ ఇచ్చి సరిచేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీప్యూటీ డెమో సాంబశివ రెడ్డి, రామకృష్ణ సీనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.




# విజయవంతం అయిన ఆరోగ్య శిబిరం

ఖమ్మం లీగల్, ప్రభాతవార్త : ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలో శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రాజగోపాల్ ప్రారంబించారు. ఈ ఆరోగ్య శిబిరం మలక్పేట యశోద ఆసుపత్రి సౌజన్యంతో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించారు. న్యాయవాదులకు ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాద సంఘం అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గద్దల దిలీప్ కుమార్, ఆర్. జాన్ బాబు, డాక్టర్ సోహెల్, డాక్టర్ సిందు, డాక్టర్ స్వాతి, డాక్టర్ విశ్వనాధ్, టెక్నికల్ స్టాఫ్ ఉమా తదితరులు పాల్గొన్నారు.





# ఖమ్మంలో కదం తొక్కిన ఉద్యోగులు

ఖమ్మం ఏప్రిల్ 25, ప్రభాత వార్త:




ఖమ్మం జిల్లా తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం బైక్ ర్యాలీలో ఖమ్మం జిల్లా ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు . పెండింగ్ బకాయిలు వెంటనే మంజూరు చేయాలి, పిఆర్సి వెంటనే అమలు చేయాలి, ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి, ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి అని నినాదాలు చేస్తూ ఐడీఓసి నుండి టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం టిఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఉద్యోగ సదస్సులో జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఫైనాన్షియల్ ఇయర్ మొదట్లోనే నెంబర్ స్టేట్మెంట్ పంపే ముందు ఉద్యోగులకు సంబంధించిన బకాయిలను మినహాయించి సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించాలని, ఉద్యోగుల సంక్షేమం బాగుంటేనే ఉద్యోగులు ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో చురుగ్గా పాల్గొంటారని మారం జగదీశ్వర్ అన్నారు. రాష్ట్ర జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ .. డియర్నెస్ అలవెన్స్ చెల్లింపు, బకాయిలతో సహా 5 డీఏ ల చెల్లింపు విషయంలో ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని, కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు, ఉద్యోగ భద్రతపై స్పష్టమైన విధానం రూపొందించాలని, వివిధ శాఖల్లో చెల్లింపు బాకీలున్న పెండింగ్ బిల్లులను తక్షణమే క్లియర్ చేయాలని, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సమావేశము ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించి ఆమోదయోగ్యమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ కో చైర్మన్ మన్నెబోయిన తిరుపతి, చావా రవి, శ్యామ్, శోభన్ నాయక్, నయీం పాషా, ఖమ్మం జిల్లా టిజిఇజేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, కన్వీనర్ కస్తాల సత్యనారాయణ కోచైర్మన్ లు పిఆర్టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు , యూటీఎఫ్ సెక్రటరీ పారుపల్లి నాగేశ్వరరావు , రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తుంబూరి సునీల్ రెడ్డి, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మామునూరి రాజేష్, టి.పి.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్, జిల్లా అధ్యక్షులు ఏ.వి నాగేశ్వరరావు, హెడ్మాస్టర్స్ అసోసియేషన్ సంఘ అధ్యక్షులు వీరస్వామి టిఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టిజిఓస్ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, ఎంపీఓస్ అసోసియేషన్ మల్లెల రవీంద్ర ప్రసాద్, తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య, ఎస్జీపిఏటీ జిల్లా అధ్యక్షులు పరిస పుల్లయ్య, గోపి చంద్, పెన్షనర్స్ సంఘం ఎం.సుబ్బయ్య, డాక్టర్స్ అసోసియేషన్ డాక్టర్ బాబు రత్నాకర్, , ఎస్.టి.ఎఫ్ జి .యాదగిరి, ఎస్టియు దొడ్డ వరప్రసాదరావు , తెలంగాణ డిగ్రీ కాలేజీ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సూరంపల్లి రాంబాబు, టీజీజెఎల్ఏ సెక్రటరీ ఎం తిరుపతిరావు జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు, ఎస్టిఎఫ్ జనరల్ సెక్రెటరీ ఎస్కే. మన్సూర్, టీజీవోస్ హౌస్ బిల్డింగు సొసైటీ అధ్యక్షులు పి.విజయ్ కుమార్, టి.జి.ఓ మహిళా విభాగం అధ్యక్షురాలు ఉషశ్రీ, శ్రీదేవి టి.జి. పి.ఆర్.టి యు, దిగుమర్తి శిరీష, మట్ట శ్రీనివాసరావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బిక్కు, వెంకటరమణ, అంజమ్మ డ్రైవర్ల సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రెటరీ అసోసియేషన్ బి .తిరుపతిరావు, ఎన్ రమేష్ ,గవర్నమెంట్ డ్రైవర్స్ అసోసియేషన్ ఎస్వీ ప్రసాద్ కే వేణుగోపాల్ ఐ.జి.ఎస్ రాజు, ఐ. కె. పి. జె. లక్ష్మణరావు, వెంకట రామారావు, అంగన్వాడి టీచర్స్ అసోసియేషన్ భవాని, పద్మ , రఘుపతి విజయ కుమారి మల్లేశ్వరి, నాగమణి, విజయలక్ష్మి, ఆశా వర్కర్స్ అసోసియేషన్ ఈ.కరుణ కే. రమణ పోలీస్ అసోసియేషన్ ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం నగరంలో బాలాజీ టీ స్టాల్ తొలగింపు

ఖమ్మం కార్పొరేషన్ ఏప్రిల్ 25 ప్రభాత వార్త ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని శ్రీ శ్రీ సర్కిల్ వద్ద 35 అడుగుల రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసిన బాలాజీ టీ స్టాల్ను టౌన్ ప్లానింగ్ అధికారులు మరియు డీఆర్ఎఫ్ (డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) సిబ్బంది తో కలిసి తొలగించారు.



# ఉగ్రవాదుల హత్యాకాండకు నిరసనగా ఖమ్మం మహిళలు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన

ఖమ్మం కల్చరల్ ఏప్రిల్ 25 ప్రభాత వార్త:

కాశ్మీర్ లో జరిగిన దారుణ మారణకాండ కు నిరసనగా జెడ్పీ సెంటర్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తుల ర్యాలీతో మహిళలు వారికి ఘన నివాళులర్పించడం జరిగింది . ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పమ్మి అనిత మాట్లాడుతూ స్వాతంత్రం అనంతరం వచ్చిన 60 ఏళ్ల తర్వాత జమ్మూ కాశ్మీర్ కు స్వయం ప్రతిపదికన ఉన్న జమ్మూ కాశ్మీర్ ని ఎలివేట్ చేస్తూ వారికి ఎన్నికలు కల్పించి జమ్మూకాశ్మీని పర్యాటక ప్రదేశంగా ప్రకటించిన తర్వాత సుసంపన్నంగా సుఖసంతోషాలతో అక్కడి ప్రజలు చిన్నారులు బడికి వెళుతూ పనులు చేసుకుంటూ ఉన్న క్రమంలో పాకిస్తాన్ ఉగ్రవాదులు హింసకాండ కు పాల్పడటం చాలా బాధపడటం



చాలా బాధాకరమని మా దేశం తిండి తిని , సింధు జలాలను కూడా వారికి ఇచ్చిన పక్షంలో వారి వంకర బుద్ధి మరొకసారి చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు . భారతీయ సంతతిని బట్టలు ఊడదీసి హిందువులను ఊచకోత కోసిన ఉదంతం మేము ఎప్పటికీ మరువబోము అని తగిన ఫలితం అనుభవించక తప్పదని హెచ్చరించారు . 11 ఏళ్ళు ప్రశాంతంగా ఏ బార్డర్ ఏ యుద్ధం లేకుండా ప్రశాంతంగా జరిగేటువంటి ఈ పరిస్థితుల్లో మరొకసారి వారి వంకర బుద్ధికి ప్రక్షాళన త్వరలోనే జరుగుతుంది . ఖబర్దార్ పాకిస్తాన్ ఉగ్రవాదుల్లారా మిమ్మల్ని చేర్చి చెండాల వరకు మేము ఈ నిరసన కార్యక్రమాలు చేస్తూ ఉంటాం అని అన్నారు . చనిపోయిన అమరవీరులకు ఘన నివాళులర్పిస్తూ మహిళలు మందిరము కూడా మీకు సంగతులు ప్రార్థించాలని కోరుకుంటున్నాం అన్నారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ నీరుకొండ ఉషారాణి , సుష్మా షాలిని , శ్రీరామనేని నాగమణి , జాలాది స్వరూప , సుందర స్వర్ణ , ధనలక్ష్మి , సుజాత , స్వప్న, షాహిన్ సుందరి , మాధవి తదితర మహిళ నేతలు పాల్గొన్నారు .

# మే2న న్యాయవాద సంక్షేమసంఘ సొసైటీ ఎన్నికలు

ఖమ్మంలీగల్ ,ప్రభాతవార్త : మే2న జరగనున్న న్యాయవాద సంక్షేమసంఘ సొసైటీ ఎన్నికలకు నాలుగు డైరెక్టర్ పదవులకు ఆరునామినేషన్లు దాఖలు అయ్యాయిని ఎన్నికల అధికారి తెలిపారు. సొసైటీలో మొత్తం 549 ఓట్లు ఉన్నాయి. ఇప్పటికే పోటీలో ఉన్న అభ్యర్థులు గెలుపుకోసం తీవ్రప్రయత్నాలు చేస్తు న్నారు. ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు కు గుర్తులను కెటాయించారు. అవి ఆవుల అనురాధ (బీరువా గుర్తు) వల్లపు లింగయ్య, ( బ్యాట్ గుర్తు) షేక్. నస్రీన్,( బ్యాటరీ లైట్ )కొలకలూరి ప్రసాద్( బ్రష్ గుర్తు ), కాసర రాజశేఖరరెడ్డి( బకెట్ గుర్తు ) పాలవెల్లి వెంకటేశ్వర్లు( కొబ్బరికాయ గుర్తు ) లు కెటాయించినట్లు ఎన్నికల అధికారి గుడ్డేటి రమేష్ తెలిపారు.

# ఈ ప్రాంతంలోని బొగ్గు గనులను సింగరేణి సంస్థకు కేటాయించాలి

**-సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా టీబీజీకేఎస్ ధర్నా**

**- మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్25 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో శుక్రవారం బొగ్గు గనుల వేలం, ప్రైవేటీకరణను నిరసిస్తూ తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ఏరియా బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జీఎం కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇప్పటికే అన్నిగనులు, డిపార్టుమెంట్‌లలో వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలోని బొగ్గు గనులను సింగరేణి సంస్థకు కేటాయించాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, సంస్థ పరిరక్షణే టీబీజీకేఎస్ లక్ష్యమని అన్నారు. బొగ్గు గనుల వేలం, ప్రైవేటీకరణను నిరసిస్తూ ఆందోళనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఏరియా జీఎంకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# నల్ల రిబ్బన్లు ధరించి ముస్లింల ప్రార్థనలు

**- పహల్గాం ఉగ్రదాడికి కలిగిన హింసను ఖండిస్తూ శాంతియుతంగా నిరసన**



కరకగూడెం, ప్రభాతవార్త:

పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా శుక్రవారం మండలంలోని కరకగూడెం, పద్మాపురం, అనంతారం మసీదుల్లో ముస్లింలు వారి చేతులకు నల్ల రిబ్బన్లు ధరించి ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఉగ్రదాడికి కలిగిన హింసను ఖండిస్తూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసి రెండు నిమిషాల మౌనం పాటించారు. ఉగ్ర దాడిని ప్రతీ ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు. అలాగే ఉగ్రదాడిలో అమాయకుల ప్రాణాలు కోల్పోవడం అత్యంత దారుణమైన విషయమని, మృతుల కుటుంబాలకు వారి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు. కాగా ఎంఐఎం పార్టీ అధ్యక్షులు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పిలుపు మేరకు ముస్లింలు నల్ల రిబ్బలను ధరించి ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలు మసీదుల కమిటీ సభ్యులు సయ్యద్ సజ్జాద్ హుస్సేన్, షేక్ సోందుపాషా, మొహమ్మద్ రఫీ, సయ్యద్ ఫజల్ హుస్సేన్, యాకుబ్ ఖాన్, మహిమూద్, ఖయ్యూమ్, మౌలానాలు ఫిరోజ్, ఆజాం, జఫరుద్దీన్, అన్సార్, అఫ్రోజ్, అల్తాఫ్, ఉమర్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు

**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 25 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి హైస్కూల్ నందు వేసవిసెలవుల్లో భాగంగా 8, 9, 10, ఇంటర్మీడియట్ విద్యార్థులకు పూర్తిగా ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహించనున్నట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన శుక్రవారం తన కార్యాలయంలో విద్యార్థులతో మాట్లాడారు. ఈనెల 28 నుంచి క్లాసులు ప్రారంభంకానున్నట్లు ఆసక్తిగల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు సింగరేణి హైస్కూల్ నందు హెచ్ఎంకు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ అందజేయాలని ఆయన తెలిపారు.

# సింగరేణి హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్. రమేష్**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్25 :



ఈ నెల 26న సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి సేవా సమితి, వైద్య విభాగం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు ఏరియా డీజీఎం (పర్సనల్) ఎస్. రమేష్ తెలిపారు. ఆయన శుక్రవారం తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ఈ హెల్త్ క్యాంప్‌ను రాజుపేట, పీకే-1ఇంక్లైన్ ఏరియా ప్రజలు వినియోగించుకోవాలన్నారు. సింగరేణి అస్పత్రి వైద్యులు హెల్త్ క్యాంపులో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారని ఆయన తెలిపారు.

# ప్రతిఒక్కరు వేసవి జాగ్రత్తలు తీసుకోవాలి

**- మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ నిషాంత్‌రావు**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్25 :



ఎండలు అధికంగా ఉన్నందున వడదెబ్బకు గురికాకుండా ప్రతిఒక్కరు వేసవి జాగ్రత్తలు తీసుకోవాలని మణుగూరు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిషాంత్‌రావు అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక పీహెచ్‌సీలో విలేకరులతో మాట్లాడారు. ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని, వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కువగా మంచినీరు తాగాలని, ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలన్నారు. ఇంట్లో నిమ్మకాయలు, చెక్కర, ఉప్పు కలిపి ద్రావణం తయారుచేసుకొని తీసుకోవాలన్నారు. మజ్జిగ, ఎక్కువ నీరు ఉన్నటువంటి పండ్లు, పుచ్చకాయ, కర్బూజ తీసుకోవడం వలన ఆరోగ్యానికి మేలు జరుగుతుందన్నారు. ప్రయాణసమయంలో నీరు వెంట తీసుకెళ్లాలని, తేలికపాటి తెల్లటి దుస్తులు ధరించాలని సూచించారు. ఎండలో బయటికి వెళ్లేటప్పుడు తలకు టోపీ, గొడుగు ఉపయోగించాలన్నారు. సాధ్యమైనంతవరకు 12గంటల నుంచి 4గంటలవరకు ఎండలో తిరగవద్దన్నారు. అధిక జ్వరం, వాంతులు, కళ్ళు తిరగడం, నీరసం వంటి లక్షణాలుంటే వడదెబ్బ తగిలిందని గుర్తించి వెంటనే వారి దుస్తులు వదులుచేసి, చల్లని ప్రదేశానికి తీసుకెళ్లాలన్నారు. మండలంలోని ప్రతిఒక్క పీహెచ్‌సీ, సబ్‌సెంటర్లలో, ఆశాకార్యకర్తల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతంకు సైనికుల్లా పనిచేయాలి

**-సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్25 :



ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ బలోపేతంకు సైనికుల్లా పనిచేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలం సాంబాయిగూడెంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసిన బీటీపీఎస్‌లో భూములు కోల్పోయి నిర్వాసితులుగా మారిన రైతులకు సుమారు 369 మందికి ప్లాంట్‌లో ఉద్యోగలు ఇప్పించిన ఘనత సీపీఐదే అని అన్నారు. ప్రజల పక్షాన పోరాడే పార్టీ సీపీఐ అని, ప్రజలకు అండగా ఉంటామని ప్రజా సమస్యలపైన ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. తొలుత జమ్మూకాశ్మీర్ ప్రాంతంలో అమరులైనవారికి సంతాపం తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గ సెక్రటరీ సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, దుర్గ్యాల సుధాకర్, సర్వర్, జీవీ, రామారావు, లక్ష్మయ్య, రమేష్, కృష్ణ, రాజబాబు, సతీష్, సీతారాములు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి జీఎం(ఎంఎస్) సురేష్‌బాబుకు సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్25 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో శుక్రవారం ఈ నెలలో పదవివిరమణ పొందనున్న జీఎం(ఎంఎస్) టి.సురేష్‌బాబును ఘనంగా సన్మానించారు. మణుగూరు ఏరియాకు జీఎం(ఎంఎస్) టి.సురేష్‌బాబు విచ్చేయడంతో ఏరియా అధికారుల ఆధ్వర్యంలో ఏరియా జీఎం దుర్గ రామచందర్ చేతుల మీదుగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీకేఓసీ పీవో లక్ష్మీపతిగౌడ్, ఏజీఎం( ఐఈ) బొజ్జ రవి, ఏరియా ఎస్వోటూ జీఎం డి. శ్యాంసుందర్, ఏరియా ఇంజనీర్ ఆర్. శ్రీనివాస్, డీజీఎం(ఐఈడీ) కె. వెంకట్రావు, డీజీఎం(కేసీహెచ్‌పీ) మధునాయక్, పీకేఓసీ పీఈ వీరభద్రుడు, సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్ బాబుల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ..

## - రికార్డుల పరిశీలన చేసిన ఎస్పీ రోహిత్..

## - దొంగతనాల కట్టడికి పలు సూచనలు..

ఇల్లెందు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:



ఇల్లందు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్ లో కేసులో పురోగతి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణను కలియ తిరుగుతూ సీజ్ చేసిన వాహనాల వివరాలను డిఎస్పి చంద్రభాను, సిఐ బత్తుల సత్యనారాయణ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పి రోహిత్ రాజ్ స్థానిక విలేకరులతో మాట్లాడారు. స్టేషన్ లో నమోదైన కేసుల



పురోగతి, రౌడీ షీటర్ల ప్రస్తుత కదలికల వివరాలను తెలుసుకున్నట్లు తెలిపారు. తెలంగాణ పోలీస్ టెక్నాలజీ పరంగా ముందుందని, క్షేత్రస్థాయిలో మరింత తీసుకు వెళ్లేందుకు కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు. డయల్ 100, బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ విభాగాల సిబ్బంది పనితీరును పర్యవేక్షించినట్లు తెలిపారు. వేసవిలో అప్రమత్తంగా ఉండాలని, దొంగతనాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు, సూచనలను చేయడం జరిగిందన్నారు. ప్రజలు సైతం అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి దొంగతనాలకు తావివ్వకుండా ఊర్లకు వెళ్లే వారు పోలీసులకు ముందస్తు సమాచారం ఇస్తే ఆ ప్రాంతాలలో గస్తీ పెంచడం జరుగుతుందన్నారు. పట్టణం, గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను, సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐలు సూర్య, శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలకు పోరాడుదాం

ఇల్లెందు అర్బన్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:



మేడే స్ఫూర్తితో పని గంటల పెంపుకు వ్యతిరేకంగా, నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై, లివింగ్ వేతనంకై, పోరాడాలని టి యు సి ఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి అన్నారు. శుక్రవారం మేడే పోస్టర్లను స్థానిక చంద్ర కృష్ణమూర్తి పోస్టర్లను ఆవిష్కరించారు. కార్మిక వర్గం పోరాడి, రక్త తర్పణ చేసి 8 గంటల పని దినం, హక్కులు సౌకర్యాలు సాధిస్తే నేడు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడానికి, ఈ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నదని దానిలో భాగంగానే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని అన్నారు, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని అన్నారు. ఇలాంటి కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలంటే బలమైన కార్మిక, ప్రజా పోరాటాలే మార్గం అన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ ఇల్లందు ఏరియా అధ్యక్షులు పాయం వెంకన్న, వీరన్న నాయిని కృష్ణ బోళ్ల సీతారాములు నాయిని కృష్ణ, బండ రాజమ్మ, బోయపోతుల సంజీవ్, బాలాజీ వెంకటేశ్వర్లు, బండారు లక్ష్మి శైలజ కూతాడి పద్మ, కలీం తోకల ఇంకా తదితర కార్మికులు పాల్గొన్నారు.

# ఆదివాసి ప్రజలను దోచుకుంటున్న మద్యం మాఫియా

## - ఆదివాసి చట్టాలకు విరుద్ధంగా బెల్ట్ షాప్‌లో నిర్వహణ

## - వైన్స్, బెల్ట్ షాపుల్లో కల్తీ మద్యం విక్రయాలు

## - తహసిల్దార్‌కు ఫిర్యాదు చేసిన గుండాల మండల ప్రజలు యూత్, సభ్యులు

గుండాల, ప్రభాతవార్త:

గుండాల మండలంలో మద్యం మాఫియా రెచ్చిపోతుంది.. ఆదివాసి చట్టాలకు విరుద్ధంగా వైన్ షాపులు, బెల్ట్ షాపులు ఏకమై ఆదివాసీ ప్రజల జేబులకు చిల్లులు వేస్తున్నారు.. ఆదివాసి చట్టాలకు విరుద్ధంగా ఏజెన్సీ ప్రాంతంలో మద్యం ఏరులై పారుతుంది.. వైన్స్ షాపుల్లో సైతం కల్తీ మద్యం విక్రయాలతో అమాయక ప్రజల ఆరోగ్యాలు అనారోగ్య పాలవుతున్నాయని గుండాల మండలం ప్రజలు, యూత్ సభ్యులు, ఆదివాసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుండాల మండలంలో వైన్స్, బెల్ట్ షాపుల యజమానులపై తగు చర్యలు తీసుకోవాలంటూ మండల తహసిల్దార్ కి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. వైన్స్ షాపుల యజమానులు బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ బ్రాండెడ్ మందులను బెల్లులకు తరలిస్తూ ఒక్కో క్వార్టర్ పై రూ 50 అధికంగా వసూలు చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివాసి చట్టాలకు వ్యతిరేకంగా మద్యం మాఫియాగా ఏర్పడి అమాయక గిరిజనుల



ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న వైన్స్, బెల్ట్ షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని బెల్ట్ షాపులను వెంటనే మూయించాలని డిమాండ్ చేస్తున్నారు. వైన్స్ షాపులు సైతం సమయపాలన పాటించకుండా బెల్ట్ షాపులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైన్స్, బెల్ట్ షాపుల మద్యం విక్రయాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళనలకు పూనుకుంటూ మంటూ హెచ్చరిస్తున్నారు. మద్యం మాఫియాను అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందంటూ పలుమార్లు ఫిర్యాదులు చేసిన ఫలితం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా బెల్ట్ షాపులను అరికట్టాలని వైన్స్ షాపులు సమయపాలన పాటించేలా ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించాలని డిమాండ్ చేస్తున్నారు.

# పట్టణంలో తాత్కాలిక షెల్టర్లు ఏర్పాటు చేయాలి

## - ముద్రగడ వంశీ

ఇల్లందు టౌన్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:



మండుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా ప్రయాణికుల కోసం తాత్కాలిక బస్ షెల్టర్లు, చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని టిడిపి నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల పైగా నమోదవుతున్న దన్నారు. చిన్న పిల్లలు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పాత బస్టాండ్, జగదాంబ సెంటర్లలో తాత్కాలిక షెల్టర్లు ఏర్పాటు చేయాలని కోరారు. మున్సిపాలిటీ చొరవ తీసుకుని వెంటనే ఏర్పాట్లు చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ గతంలో కూడా ఈ విషయంపై కమిషనర్‌ను కలిసి విన్నవించిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా పరిస్థితిని గ్రహించి చలివేంద్రాల ఏర్పాటు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# ఇల్లందు నూతన ఎస్ఐగా శ్రీనివాస్ రెడ్డి..

ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:

ఇల్లందు ఎస్ఐ 2 గా పి. శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. 2014 ఎస్ఐ బ్యాచ్ కు చెందిన శ్రీనివాస్ రెడ్డి మట్టేవాడ, కేసముద్రం, గార్ల పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వహించి, వీఆర్ విభాగం నుంచి ఇల్లందు ఎస్ఐ 2గా రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు ఉన్నతాధికారుల సూచనల మేరకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను, సీఐ బత్తుల సత్యనారాయణ లను కలిశారు.



# మలేరియా దినోత్సవ ర్యాలీ..

ఇల్లెందుటౌన్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:




ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డా. మురళీకృష్ణ మాట్లాడుతూ దోమల నివారణతోనే మలేరియా వ్యాధిని అరికట్టవచ్చన్నారు. ఇళ్లలో దోమ తెరలు, కిటికీలకు జాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఖాళీ సీసాలను, నీటి ట్యాంకులలో దోమలు గుడ్లు పెట్టకుండా మూతలను వినియోగించాలన్నారు. ఇంటి ఆవరణలో నీటి గుంతలు, మురుగు కాలువలను శుభ్రంగా ఉండేలా జాగ్రత్త వహించాలని తెలిపారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ ఇంచార్జ్ రాజేష్, ల్యాబ్ టెక్నీషియన్లు తిరుమలరావు, శంకర్, ఫార్మసిస్ట్ సుధా, ఏఎన్ యం, ఆశా లు పాల్గొన్నారు.

# అధికారులను అడ్డుకున్న గ్రామస్థులు

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:**



మండలంలో ఇందిరమ్మ ఇళ్ళ సర్వేకు వచ్చిన అధికారులను గ్రామస్థులు అడ్డుకున్నారు. మండలంలోని గుర్రాలచెరువు గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇల్లు సర్వేకి అధికారులు రావడం జరిగింది. వారు సర్వేచేస్తున్న క్రమంలో గ్రామస్థులు వచ్చి మాట్లాడుతూ గ్రామస్థులకు ఎవరికి తెలియకుండా ఇందిరమ్మ కమిటి సభ్యులు అర్హత లేని వారి పేర్లు రాసి పంపించారని కావున మీరు సర్వే చేయవద్దని వారిని అడ్డుకున్నారు. మరలా అర్హులైన వారి పేర్లు రాసి పంపించాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

# వినాయకపురంలో ప్రపంచ మలేరియా దినోత్సవం



**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ రామ్‌దాస్ ఆధ్వర్యంలో మలేరియా వ్యాధి నిర్మూలన కొరకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు గాను ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలో డాక్టర్ మాట్లాడుతూ మలేరియా వ్యాధి ప్రమాదకరమైన దని దీనిని నిర్మూలించడానికి ప్రజలందరూ ప్రతీ శుక్రవారం మంగళవారం డ్రైడే పాటించాలని, దోమలు పుట్టకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ మోహన్, వెంకటేశ్వరావు, విజయ్‌రెడ్డి, దుర్గమ్మ, బేబి, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల వ్యాప్తంగా పూర్తి బంద్

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:**



జమ్మూకాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా నేడు అనగా శనివారం అశ్వారావుపేట మండల వ్యాప్తంగా పూర్తి బంద్‌కు పిలుపు నివ్వడం జరిగిందని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాద్ తెలిపారు. కావున నేడు అన్నిరకాల వ్యాపారస్థులు సంపూర్ణ బంద్ పాటించడానికి నిర్ణయిండచం జరిగిందని కావున అందరూ సహకరించాలని అన్నారు. అదే విధంగా ఉదయం 9.30కి అన్ని రకాల వ్యాపారస్థులు, అన్ని రాజకీయ పార్టీలతో జాతీయ జెండాలతో నిరసన ర్యాలీ జరుగుతుందని తెలిపారు.

# మోడల్ ఇందిరమ్మ ఇంటిని పరిశీలించిన సిఇఓ

**దమ్మపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:**



మండల కేంద్రం దమ్మపేట మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మితమైన మోడల్ ఇందిరమ్మ ఇంటిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముఖ్య కార్య నిర్వహణ అధికారి(సిఇఓ) బి నాగలక్ష్మి శుక్రవారం పరిశీలించారు. ముందుగా మండలంలోని అల్లిపల్లి గ్రామ పంచాయతీకి ప్రత్యేక అధికారిగా విధులకు హాజరైన ఎఇ జమకిలాల్ గ్రామంలో వెరిఫికేషన్ చేస్తున్న సమయంలో సందర్శించారు. వెరిఫికేషన్ తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ మే 1వ తేదీ నాటికి పూర్తిచేసి 2వ తేదీన గ్రామ పంచాయతీ కార్యాలయంలో అర్హులైన వారి జాబితా ప్రకటించడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం 400 నుండి 600ల అడుగుల ఏర చేపట్టవలసిందిగా సిఇఓ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీంద్రరెడ్డి, అల్లిపల్లి సెక్రటరీ మురళి తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట సిఐగా నాగరాజు నియామకం

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట సిఐగా పింగలి నాగరాజు నియమిస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక కార్యాలయంలో నాగరాజు విధుల్లో చేరారు. కాగా ఇప్పటి వరకూ పనిచేసిన సిఐ కరుణాకర్ ఐజి కార్యాలయానికి అటీచ్‌కాగా కొత్తగూడెంలో పనిచేస్తున్న నాగరాజును అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌కు కేటాయించారు. ఈ మేరకు ఆయన విధుల్లో చేరడం జరిగింది.

# డెలివరీ గ్లోబల్ జస్టిస్ ప్రోగ్రామ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:**

హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతున్న అంతర్జాతీయ సదస్సులో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం పాల్గొన్నారు. 70వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న ఈ సదస్సులో సమకాలిన ప్రపంచ సమస్యపై సుమారు 100కు పైగా వివిధ దేశాల నుండి వచ్చిన 450 మంది ప్రతినిధులతో ఆర్థిక కాలుష్య న్యాయాలు, బహుళత్వ వైవిద్యం తదితర అంశాలపై చర్చించారు.

# నల్లబ్యాడ్జీలతో ముస్లింల నిరసన

**అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:**

కాశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ మండల కేంద్రం అశ్వారావుపేటలో ముస్లిం సోదరులు నిరసన కార్యక్రమాలు జరిపారు. శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి ప్రార్థనలకు హాజరైన ముస్లిం సోదరులు స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో ఉగ్రదాడిలో మరణించిన పర్యాటకులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ మౌనం పాటించారు.




# పామాయిల్ తోటలు పరిశీలించిన ఆయిల్ ఫెడ్ చైర్మన్

**దమ్మపేట రూరల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని జగ్గారం గ్రామంలోని పామాయిల్ తోటలను ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి శాస్త్రవేత్తలతో కలిసి శుక్రవారం పరిశీలించారు. జగ్గారం గ్రామానికి చెందిన పామాయిల్ రైతు కారం శ్రీరాములు గతంలో జాతీయ ఎస్టి కమిషనర్ జాటోత్ హుస్సేన్ నాయక్ ను కలిసి నాసిరకం పామాయిల్ మొక్కలపై ఫిర్యాదు చేశానని ఈ సందర్భంగా ఆయిల్ ఫెడ్ చైర్మన్ శుక్రవారం పామాయిల్ తోటలో పరిశీలించారని తెలిపారు. తోటలోని గెలలు కాయని మొక్కలను చూపించగా వాటిని పరిశీలించి జన్యు లోపమా, నర్సరీ లోపమా, విత్తనం లోపమా అనేది మరింత లోతుగా అధ్యయనం చేసి తెలుసుకుంటానని రైతుకు చైర్మన్ తెలిపారు. రైతు కారం శ్రీరాములు తనకు నష్టం జరిగిందని నష్ట పరిహారం ఇప్పించాల్సిందిగా చైర్మన్ నుకోరారు. మీ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని న్యాయం జరిగేలా చూస్తానని చైర్మన్ హామీ ఇచ్చారని రైతు కారం శ్రీరాములు తెలిపారు. అలాగే ప్రక్కనే ఉన్న మరో రైతు తోటను పరిశీలించారు. తోటలో అన్ని మొక్కలు బాగున్నాయని రైతును వివరాలు అడిగారు. రైతు ఖిగోద్రెజ్ ఖినర్సరీ నుండి పామాయిల్ మొక్కలు తెచ్చానని చైర్మన్ జంగారెడ్డికి తెలిపారు. రైతు సమస్యలపై రహదారి ఇబ్బందులు, పామాయిల్ అక్రమాలపై రైతులు ఫిర్యాదు చేసి విచారణ జరిపించాలని చైర్మన్ జంగారెడ్డిని రైతులు కోరినట్టు కారం శ్రీరాములు తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు తుమ్మూరు ఉమామహేశ్వరరావు, కుక్కెరపాటి పుల్లయ్య చెలి కాని సూరిబాబు, మడివి బాలరాజు, సోయం ఎర్రప్ప వాడే కృష్ణమూర్తి స్వయం వీరస్వామి రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెహల్గామ్ ఉగ్రదాడి అవమానవీయం

## - ముక్తకంఠంతో ఖండన, కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ

**దమ్మపేట రూరల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**

సౌత్ కాశ్మీర్ అనంత నాగ్ జిల్లా మహల్ గాంవ్ లో 27 మంది పర్యాటకులపై ఉగ్రవాదుల కాల్పులు జరిపి వారి ప్రాణాలు బలి తీసుకోవడం అమానవీయ చర్యని అందరూ ముక్తకంఠంతో ఖండించాలని దమ్మపేట వాసవి క్లబ్, లైన్స్ క్లబ్ ,దమ్మపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తిల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ దేశ పౌరులపై కాల్పులు జరిపి హత్య చేయడం అనాగరిక చర్యని ఈ దాడిని ఉగ్రవాదులు కేవలం హిందువులను లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపటం ముమ్మాటికి పిరికిపంద చర్యనని స్పష్టం చేశారు. హిందూ ముస్లింల మధ్య చిచ్చు రేపి దేశ సమైక్యతను దెబ్బతీసేందుకు ప్రేరేపిత ఉగ్రవాదులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ దాడిని యావత్ భారత పౌర సమాజం ముక్తకంఠంతో ఖండించాలన్నారు. మరోమారు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అమరులకు నివాళులర్పించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దార మల్లికార్జునరావు, దారా ప్రసాద్, దారా నాగేశ్వరరావు, దమ్మపేట ప్రెస్ క్లబ్ చైర్మన్ ఆక్కం సత్యనారాయణ, సీనియర్ పాత్రికేయులు చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రి, తోట మల్లేశ్వరరావు, పానుగంటి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# సువార్త సందేశం తెలపడమే జీవిత ఆశయం

**- రాఫా బైబిల్ కాలేజీ 8వ గ్రాడ్యుయేషన్ వేడుక**

**- ఘనంగా ఆర్జియం 13వ కన్వెన్షన్**

**- ప్రిన్సిపల్ జేమ్స్ చాకో**

**- విద్వాన్ హైస్కూల్ ప్రాంగణంలో ప్రత్యేక ప్రార్థనలు**



**కారేపల్లి ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**

సువార్త సందేశం తెలపడమే జీవితాశయం లో తమ బాధ్యతలు నెరవేర్చాలని రాఫా బైబుల్ కాలేజ్ ప్రిన్సిపల్ జేమ్స్ చాకో అన్నారు. సింగరేణి మండల పాస్టర్స్ ఫెలోషిప్ , రాఫా గాస్పెల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఆర్జిఎమ్ 13వ కన్వెన్షన్ కార్యక్రమం గురువారం రాత్రి కారేపల్లి మండల కేంద్రంలోని విద్వాన్ డీజీ స్కూల్ ఆవరణలో నిర్వహించారు..పాఠశాల ప్రిన్సిపల్ జేమ్స్ చాకో అధ్యక్షతన మూడు రోజుల పాటు జరిగిన కార్యక్రమంలో యవనస్తులతో పాటు దేవుని బిడ్డలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.దేవాది దేవుడు యేసు క్రీస్తు పేరున ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.చివరి రోజైన గురువారం రాఫా బైబిల్ కాలేజ్ లో చదువుకున్నవారికి గ్రాడ్యుయేషన్ను జేమ్స్ చాకో అందజేశారు.ఈ సందర్భంగా విజయకుమార్ కురియన్ మార్టిన్ జేమ్స్ చాకో లు మాట్లాడుతూ కులమత బేధములు లేకుండా అందరూ ఒక మంచి మనసు కలిగి ఉండాలన్నారు. భారతదేశంలో మనమందరము నివసిస్తున్నామని మనలో కక్షలు భేదములు లేకుండా అందరూ అన్నదమ్ముల్లాగా కలిసిమెలిసి ఉండి ఈ భారతదేశంలో మనం కాపాడుకుందాం అన్నారు. ఆపదలో ఒకరిని ఒకరు సహాయం చేసుకుని కష్టములో బాధలో ఉన్న వారిని ఆదుకొని అనాథలకు పేదలకు తల్లిదండ్రులు లేని పిల్లలను దగ్గరకు తీసుకొని వారి మంచి దోవలో నడిపించేదే క్రీస్తు మార్గం అన్నారు. ప్రతి ఒక్కరు మనస్సాక్షి కలిగి ప్రేమ అనురాగాలతో మెలగాలని దేవుడు ఏదైతే చెప్పాడో అది మన అందరి మీద బాధ్యత ఉన్నదని అనేకులకు ప్రేమను పంచుతూ అనేకులకు మనం సాయపడుతూ ఉండాలన్నారు.దేవుని మార్గంలో నడిచే,దేవుని వాక్యాన్ని మహిమపరుస్తూ సేవ చేయాలనుకున్న బిడ్డలకు రాఫా బైబిల్ కాలేజ్ లో చదువుకునేందుకు వీలు కల్పిస్తుందని అన్నారు. దేవుని మార్గంలో సేవ చేయాలనే కోరిక అందరికీ ఉన్నప్పటికీని అది పరిపక్వత చెందదని,దానికి పూర్తిస్థాయిలో విద్యనభ్యసించినప్పుడే సరియైన మార్గంలో సువార్తను ప్రకటించగలుగుతారని అన్నారు.రఫా బైబిల్ కాలేజీలో విద్యనభ్యసించిన వారికి గ్రాడ్యుయేషన్ ను జేమ్స్ చాకో అందజేశారు.ఈ కార్యక్రమంలో విజయకుమార్,కురియన్,మార్టిన్, పాస్టర్స్ ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షులు టీ.మధు సూ దన్ రావు,అధ్యక్షులు ప్రేమ్ సాగర్,సెక్రటరీ విలియం కేరి,పాల్ రాజ్,జాన్ ప్రకాష్,స్టీఫెన్ పాల్,ప్రభు ప్రసాద్,జయ రాజు,మోసెస్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసమే భూభారతి ఎమ్మెల్యే రాందాస్‌నాయక్





**వైరా,ఏప్రిల్25,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో రైతులు సాగు చేసుకున్న భూములకు భూమి హక్కులు కల్పించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టం అమలులోకి తెచ్చిందని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. వైరాలో భూభారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వైరాలో భూభారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, ఆర్‌డివో నర్సింహారావు, జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం రైతులకు సంక్షేమ పథకాలు సాగు చేసుకుంటున్న భూములకు హక్కులు కల్పించేందుకు భూభారతి చట్టం అమలులోకి తెచ్చిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా రూ.2లక్షలు రుణమాఫి, రైతుభీమా వరి ధాన్యం పండించిన రైతులకు రూ.500ల బోనస్ పథకాలు అమలు చేసిందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందని అన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలు అమలు చేసిందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతుల సాగు చేస్తున్న భూములపై సమస్యలు ఉంటే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకొచ్చి సమస్యలు పరిష్కారం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమలో ఆర్‌డివో నర్సింహారావు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, తహశీల్దార్ శ్రీనివాసరావు, కాంగ్రేస్ పార్టీ మండల నాయకులు శీలం వెంకటనర్సి రెడ్డి, రైతు సంఘం నాయకులు బొంతు రాంబాబు, రైతులు పాల్గొన్నారు.

# పంట కాల్వ పూడికతీత, రిటైనింగ్ వాల్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





**వైరారూరల్,ఏప్రిల్25,ప్రభాతవార్త:**

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాల్వ అభివృద్ధికి తట్టెడు మట్టి తీయలేదు.పిరికెడు చెట్టు పీకలేదు. గతంలో ఈ కాల్వను వైరా నుండి తాటిపూడి వరకు భట్టి విక్రమార్క అభివృద్ధి చేశారు. రూ.40కోట్లతో తాటిపూడి నుండి గన్నవరం వరకు కాల్వ అభివృద్ధి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా వైరా మండలం తాటిపూడి గ్రామం నుండి గన్నవరం వరకు రూ.40కోట్లతో అభివృద్ధి చేయతలపెట్టిన పంట కాల్వ పూడికతీత రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

# ధాన్యం కొనుగోలు చేయాలని తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

**తల్లాడ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**



గత నెల రోజుల నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం నిర్వాహకులు సరైన సమాధానం చెప్పకుండా మండల కమిటి ఆధ్వర్యంలో మండల పరిధిలోని మల్లూరు తండా రైతులు శుక్రవారం తల్లాడ తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు శీలం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ సన్న రకాలు పండించిన ధాన్యం కొనుగోలు సెంటర్లలో కొనుగోలు చేయకుండా మిల్లర్లతో మాట్లాడుకోమని బాధ్యత లేని సమాధానం చెబుతున్నారన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతి గింజను కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని, లేని పక్షంలో రైతులతో కలిసి రోడ్డు దిగ్బందం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వెంటనే కొనుగోలు చేసే ప్రయత్నం చేస్తామని, రైతుల సమస్యలను పరిష్కరిస్తామని తహశీల్దార్ చెప్పడంతో రైతులు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్‌రావు, పులి కృష్ణయ్య, చల్లా నాగేశ్వరరావు, షేక్ మస్తాన్, దశరథ నాయక్, మాలోత్ హనుమ, బానోతు సైదా, బానోతు బాల, మాలోత్ మాన్సింగ్, భూక్య పీకు తదితరులు పాల్గొన్నారు.

# దోమల వల్ల వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండండి

**- దోమల నివారణ చర్యలు పాటించండి**

**కామేపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:**

ప్రపంచ మలేరియా దినో త్సవం సందర్భంగా కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం అవగాహ న సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలు పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచుకోవాల ని,ఇళ్ళ ముందు మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాల ని కోరారు.దోమల లార్వాలు వృద్ధి కాకుండా చేసుకోవాలని, చలితో జ్వరం వస్తే ఆరోగ్య కేంద్రానికి వచ్చి రక్త పరీక్షలు చేయించుకుని డాక్టర్ ని సంప్రదించి వైద్యం చేయించు కోవాలని డాక్టర్ పూజిత చౌదరి అన్నారు.అవగాహన కల్పిం చేందుకు ఇంటింటా సర్వే కార్యక్రమం చేపట్టడం జరిగింద ని వైద్య విస్తరణాధికారి కె. వెంకటేశ్వర్లు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు డి.రాధా కృష్ణ , నరేంద్ర నాయక్ లు,మహిళా సూపర్వైజర్ యం.లక్ష్మీ, స్టాఫ్ నర్స్ దీనా కుమారి,104 ఎఫ్డిహెచ్ఎస్ ఫార్మాసిస్ట్ కొత్తపల్లి కృష్ణా రావు, ఏఎన్ఎం లు ఉష, చిన్ని, సుమిత్ర, ధనంజ, స్వరూప పాల్గొన్నారు.



# ఇస్లాం అంటేనే శాంతి ఇస్లాంలో హింసకు తావు లేదు...

**- సత్తుపల్లిలో ముస్లింలు శాంతి ర్యాలీ...**

*సత్తుపల్లి ఏప్రిల్ 25 ప్రభాతవార్త :*



కాశ్మీర్ పర్యాటకులపై ఉగ్రవాదులు మారణకాండను తీవ్రంగా ఖండిస్తూ శుక్రవారం జామే మసీద్ అధ్యక్షులు ఎస్.కె రసూల్ సెక్రటరీ ఎండి కమల్ పాషా ఆధ్వర్యంలో శుక్రవారం సత్తుపల్లిలోని అన్ని మసీదులో ఎదురుగా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తూ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, హంతకులకు తగిన శిక్ష విధించాలని కోరుతూ ముస్లిం సోదరులు అందరూ అన్ని మసీదులు ఎదుట నిరసన వ్యక్తం చేయడం జరిగింది. దేశం కోసం అనేకమంది అమరులయ్యారు ఈ దేశాన్ని కాపాడుకోవడానికి ఉగ్రవాదాన్ని తుది ముట్టించటానికి ముస్లింలు ఎవ్వరూ ఎవ్వరైనా ఏ మతస్తులైనా తగిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని మసీద్ ల సభ్యులు ఎండి రియాజుద్దీన్ ఎస్ కే వహీద్ యూసఫ్, ఖలీల్, సలీం, వయా జలి, అయు పాషా సౌకత్ బుడెన్, ఆవిద్, మోలానా, ముబారక్, జానీ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పార్కులు సుందరీకరణ చేయండి...

**- ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్**

*సత్తుపల్లి ఏప్రిల్ 25 ప్రభాతవార్త :*



సింగరేణి సంస్థలోని కొత్తగూడెం ఏరియాలో ఉన్న పార్కులు సత్తుపల్లి, రుద్రంపూర్, రామవరం, జీ.కే.ఓ.సి పి, ఎకో పార్క్ ప్రగతివనం, గణేష్ చమన్ మరియు, నెహ్రూ బస్తి పార్క్ లలో బర్త్ డే మరియు ప్రీ వెడ్డింగ్ ఫోటో షూట్ల కొరకు, ఉపయోగకరమైన లైటింగ్ మరియు, ఫోటోషూట్ కు కావలసిన విధంగా పార్కులను సుందరీకరణ గా ఏర్పాటు చేయాలని, ఐ ఎన్టియుసి కొత్తగూడం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు ను శుక్రవారం కలిసి వారికి మెమరాండం ఇవ్వడం జరిగింది. జిఎం సానుకూలంగా స్పందించి త్వరలో ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు.

# మండల, గ్రామ సమాఖ్యల తనిఖీలు

*కల్లూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:*



కల్లూరులోని స్త్రీశక్తి భవనంలో శుక్రవారం మండల గ్రామ సమైక్యల లావాదేవీల పుస్తకాలను శుక్రవారం కే సి కె ఆర్ కంపెనీ వారు ఆధ్వర్యంలో తనిఖీలు జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ సమైక్యలలో ఉన్న నగదు తీర్మానం లోన్ తీర్మానం పుస్తకం 11 రకాల పుస్తకాలు, మండల సమైక్యకు సంబంధించిన 20 రకాల పుస్తకాలను 2024 ఏప్రిల్ నుంచి 2025మార్చి వరకు బహిర్గత తనిఖీలు నిర్వహించారు .కె సి కె ఆర్ హైదరాబాద్ కంపెనీకి చెందిన రాఘవరెడ్డి, గంగాధర్ , డి ఎం జి జిల్లా అధికారి జనార్దన్లు ఆదాయ వ్యయాలు లాభనష్టాలు తెలియజేసే తనిఖీలను పూర్తిస్థాయిలో చేశారు. అనంతరం తనిఖీలకు సంబంధించిన పూర్తి వివరాలను వివరాలపై సమీక్ష సమావేశం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివోఏలు సీసీలు పాల్గొన్నారు.

# కొవొత్తులతో నిరసన తెలిపిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

*పెనుబల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:*



దక్షిణ జమ్మూ కాశ్మీర్ పర్యాటకులపై ఉగ్రవాదులు దాడికి నిరసనగా సత్తుపల్లి మాజీ సీనియర్ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కొవ్వొత్తులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు దాడికి పాల్పడిన సంఘటనలో 28 మంది పర్యాటకులు మృతి సరికాదని ప్రతి దేశం అంటుందని అన్నారు. అలాగే మృతులకు సంఘీభావంగా కొవొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఖబర్దార్ పాకిస్థాన్ ఇలాంటి చేతకాని కాల్పులకు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమం లో పెనుబల్లి మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాల సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే

*సత్తుపల్లి ఏప్రిల్ 25 ప్రభాతవార్త :*



హైదరాబాద్‌నోవాటల్ హోటల్ లో రెండు రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమం తొలిరోజు శుక్రవారం జరిగిన ఇంటర్నేషనల్ కన్వెంక్షన్ భారత్ సమిత్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లతో కలిసి సమిత్ లో పాల్గొన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. తొలి రోజు జరిగిన కార్యక్రమంలో ఈ దిగువ అంశాలపై ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి ప్రసంగించారు. జాతీయ ఉపాధి హామీ పథకం తీరుపై, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన ఎలా జరుగుతుంది క్షేత్రస్థాయిలో అనే అంశంపై సదస్సులో ఎమ్మెల్యే వివరించారు. అలాగే లింగ సమానత్వం మహిళా హక్కులపై సమీక్ష, సమాచార వాస్తవాలు అపోహలపై, యువత భవిష్యత్ రాజకీయాలపై చర్చ, కొత్త ప్రపంచ కూటములు దిశగా చర్చ తదితర అంశాలపై ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి మొదటి రోజు కార్యక్రమంలో ప్రపంచ దేశాల ప్రతినిధుల మధ్య ఆంగ్ల భాషలో అనర్గళంగా ప్రసంగించగా పలువురు ఆసక్తిగా ఆలకించారు.



# మేడును జయప్రదం చేయాలి

**- టీయూసీఐ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్25 :*

139వ మేడే దినోత్సవాన్ని జయప్రదం చేయాలని టీయూసీఐ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక టీయూసీఐ కార్యాలయంలో మేడే ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. మేడే స్ఫూర్తితో పనిగంటల పెంపుకు వ్యతిరేకంగా పోరాడేందుకు కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.సంజీవరెడ్డి, జె.యాకన్న, ఓబీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను వ్యతిరేకించండి...

**- 139వ మే డే ను జయప్రదం చేయండి..**

*సత్తుపల్లి ఏప్రిల్ 25 ప్రభాతవార్త :*




కార్మికులను రెగ్యులరైజేషన్ చేయాలని సమాన పనికి సమాన వేతనంకై ఉద్యోగ సామాజిక భద్రతకే జీవించడానికి సరిపడే లివింగ్ వేతనాల పిఎం ఈఎస్ఐ సంక్షేమ బోర్డులకి పోరాడాలని 139 వ మేడే కార్మిక వాడన వీధి వీధిన అరుణ పథకాలు ఎగురవేయాలని ప్రగతిశీల అమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మేడే పోస్టల్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా( టి యు సి ఐ) జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్ మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలలో 15 చట్టాలను ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తూ మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా ఆమోదించి అమలు చేయాలన్నారు. కార్మికులను కట్టు బానిసగా మార్చబోతున్నారని, ట్రేడ్ యూనియన్ హక్కులైన సమ్మె వేతనాల గురించి వ్యాసాలు లేకుండా చేయడం అధిక పని గంటలు నీమీద కాలపరిమితి గల ఎంప్లాయిమెంట్ ఉండే విధంగా నిబంధనలు పరిశ్రమలు మూసివేత కార్మికుల తొలగింపు సులభతర అవకాశాలను కోడ్స్ లో పొందుపరిచారని కోరారు. హక్కులు హరించడమే తప్ప మరొకటి కాదని పాత చట్టాలను నవీకరిస్తున్నామని మోడీ తీయట పలుకులు విషపు గుళికలపై పంచదార పోత అని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ యొక్క మే డే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. నేడు యాంత్రికరణతో శ్రామికులు ఎనిమిది గంటల పనిని నాలుగు గంటలుగా చేసిన సరిపోతుందని కానీ పెట్టబడుదారులు నేడు కార్మిక రక్తాన్ని మరింతగా పీల్చి పిప్పిచ్చేసి సంపద చేసుకోవడానికి పన్నెండు గంటల పని పెంపుదల ముందుకు తీసుకొస్తున్నారని వారు అన్నారు. దేశంలో 47 కోట్ల మంది శ్రమజీవులలో కేవలం ఏడు కోట్ల మందికి మాత్రం ఉద్యోగ సాంఘిక భద్రత తగిన వేతనాలతో జీవిస్తున్నారని మిగతా 40 కోట్ల శ్రమజీవులందరికీ సరిపడా వేతనాలు లేక బ్రతుకు భద్రత లేక కొట్టుమిట్లాడుతున్నారని వారు అన్నారు. కార్మికులు సాధించుకున్న హక్కులను కాపాడుకోవడం కోసం కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తిప్పుకొట్టే విధంగా మేడే విస్తృత స్థాయిలో నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణ వాసం శ్రీను బట్ట వెంకన్న కొత్తపల్లి అంజన్ రావు, కృష్ణ, అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# జెండా ఆవిష్కరించిన సండ్ర

*పెనుబల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:*



పెనుబల్లి మండల పరిధిలోని యడ్లబంజర్ గ్రామంలో టీవీ రామారావు నిర్మించిన బిఆర్ఎస్ దిమ్మ వద్ద శుక్రవారం మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య జండా ఆవిష్కరించారు. 25 వసంతాలు పూర్తి చేసుకున్నందున ప్రతి ఒక్కరు 27 వ తారీకు జరగబోయే చలో వరంగల్ సభను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలనీ మండల నాయకులకు సూచించారు. పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు భాద్యత గా మన జెండా పండగను అంబరంగా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పెనుబల్లి మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి





**-జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ వెల్లడి**

**నేలకొండపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్తః**

రైతులకు ఎటువంటి ఇబ్బందులు, అసౌకర్యం కలుగకుండా మిల్లర్లు, అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ వెల్లడించారు. శుక్రవారం రాజేశ్వరపురం గ్రామం లోని అరుణాచలం రైస్‌మిల్లును ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ధాన్యం కొనుగోలు, ట్రాన్స్‌పోర్టు, కాంటాలు, బిల్లుల చెల్లింపులు తదితర అంశాల పైన ఆయన రైతులతో చర్చించారు. రైతుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతుల ఇబ్బందులను గురించి ఆయన సదరు రైస్ మిల్లు యాజమాన్యంతో మాట్లాడారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని రైస్ మిల్లర్‌లకు, అధికారులకు ఆయన సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి రైస్ మిల్లులకు తరలింపు వరకు కొనసాగుతున్న ప్రక్రియలో ఏలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంతంగా కొనసాగించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి సిఐ సంజీవ్, నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ పాల్గొన్నారు. అంతకు ముందు ఆచార్లగూడెం క్రాస్‌రోడ్డు వద్ద గల ధాన్యం కొనుగోలు కేంద్రంను జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌తో కల్సి రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సందర్శించి పరిశీలించారు. రైతుల సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల కాంగ్రేస్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, వేగినాటి లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

# లాంఛనంగా ప్రారంభమైన శ్రీవీరన్నస్వామి జాతర





**-ప్రత్యేక పూజలు చేసిన దయాకర్‌రెడ్డి సన్మానం**

**నేలకొండపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్తః**

మూటాపురం గ్రామం నందు గల శ్రీవీరన్నస్వామి దేవాలయం జాతర శుక్రవారం లాంఛనంగా ప్రారంభమైంది. తొలుత శ్రీవీరన్నస్వామి ఉత్సవ విగ్రహంతో గ్రామంలోని మహిళలు జలబిందెలతో గ్రామం నుంచి మేళ్ళతాళ్ళాలతో భారీ ఎత్తున శ్రీవీరన్నస్వామి దేవాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. శ్రీస్వామి వారికి నీళ్ళ బిందెలతో అభిషేకించారు. అనంతరం శ్రీవీరన్నస్వామి దేవాలయంలో ఆదేవాలయం కమిటి సభ్యులు, భక్తులు ప్రత్యేక పూజలు చేసారు. ఈ జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆదేవాలయం కమిటి వారు ఏర్పాట్లు చేసారు. శ్రీవీరన్నస్వామి దేవాలయం నందు మూడు రోజుల పాటు జరిగే జాతరను పురస్కరించుకుని శ్రీస్వామి వారి దేవాలయంలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి తొలిరోజు హజరై ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డికి శ్రీవీరన్న స్వామి దేవాలయం చైర్మన్ చావా కోటయ్య, కమిటి సభ్యులు రావెళ్ళ కృష్ణారావుతో పాటు ఇతర కమిటి సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించి మెమెంటో అందచేసారు. ఈ కార్యక్రమంలో శ్రీవీరన్నస్వామి దేవాలయ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు చావా కోటయ్య, కమిటీ భాద్యులు, మూటాపురం పిఏసిఎస్ అధ్యక్షుడు భాగం హేమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

**-మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పిలుపు**



నేలకొండపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్తః

ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి వెళ్ళి విజయవంతం చేయాలని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు స్దానిక విలేకరులతో ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ పార్టీ ఆవిర్బవించి 25 ఏళ్ళు అవుతున్న నేపధ్యంలో జరుగుతున్న మహోన్నతసభగా ఆయన చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు పని చేస్తుందని ఆయన చెప్పారు. తెలంగాణ గుండె ధైర్యం బిఆర్ఎస్ పార్టీ అని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ఆయన చెప్పారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసిఆర్ నాయకత్వాన్ని అందరూ బలపర్చాలని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన స్వర్ణయుగమని ఆయన అన్నారు. వరంగల్‌లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు వేలిదిగా ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్ళి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్‌ప్రసిడెంట్ మరికంటి ధనలక్ష్మీ, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్‌ల అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, సిడిసి మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, బిఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు మరికంటి రేణుబాబు, శీలం వెంకటలక్ష్మీ, గొలుసు రవి, ఎండి వాజిద్, అనగాని నర్సింహరావు, కమదన ప్రవీణ్, పగిడికత్తుల రాంబాబు, దాసరి ఉదయ్, లింగం యలమంద, కుండా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.




# భూసార పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి

**కూసుమంచి, ఏప్రిల్ 25 (ప్రభాతవార్త) :**



భూసార పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి వాణి అన్నారు. శుక్రవారం గైగొల్లపల్లి గ్రామంలో వ్యవసాయశాఖ, డిజిటల్ గ్రీన్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో భూసార ఆవస్యకతను గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఏవో మాట్లాడుతూ రైతులంతా తమ భూముల పోషకవిలువలు తెలుసుకోవాలంటే భూసార పరీక్షలతోనే సాధ్యమన్నారు. భూసార పరీక్షల అనంతరం భూమిలో ఏమిలోపం ఉందో ఆ మిశ్రమాన్ని అందించాలని కోరారు. ప్రతి రెండు, మూడు సంవత్సరాలకొకసారి భూసార పరీక్షలు నిర్వహించుకోవాలని కోరారు. భూసార పరీక్షలు చేసిన తరువాత ఏ ఎరువులు ఎంత మోతాదులో వాడాలో తెలుస్తుందని తెలిపారు. భూసార పరీక్షల ఫలితాన్ని 15నిమిషాలలో విశ్లేషణ పత్రాన్ని రైతులకు అందిస్తామని తెలిపారు. అనంతరం డిజిటల్ గ్రీన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ యశోద మాట్లాడుతూ భూసార పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం ప్రోగ్రామ్ మేనేజర్ జ్యోతి మాట్లాడుతూ రైతులు డిజిటల్ యాప్ ద్వారా తమ సమస్యలకు సమాధానాలు తెలుసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సాయిరాం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ బహిరంగ సభ విజయవంతం చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి**

**కూసుమంచి, ఏప్రిల్ 25 (ప్రభాతవార్త) :**



బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేయాలని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలం మంగలితండా, ఈశ్వరమాదారం, రాజుపేటబజార్ గ్రామాలలో నూతనంగా నిర్మించిన పార్టీ జెండా గద్దెలను ఎమ్మెల్సీ తాతామధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కందాళ మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో నిర్వహించబడుతున్న పార్టీ 25వసంతాల వేడుక బహిరంగ సభను ప్రతిఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 27న ఎల్కతుర్తిలో జరిగే సభకు గ్రామాలనుంచి భారీ ఎత్తున జనం తరలిరావాలని పిలుపునిచ్చారు. భారీ జన సమీకరణ జరిగేలా గ్రామ అధ్యక్షులు బాధ్యత తీసుకుని జనాన్ని తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామశాఖ అధ్యక్షులు, ముఖ్యనాయకులు తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ష్.. గప్‌చుప్.. అంతా నిశ్శబ్దం

**దమ్మపేట తహశీల్దారాఫీస్‌లో ఏదో జరుగుతున్నది**

**వెళ్ళిన ఆఫీసర్ మళ్ళీ రాలేదెందుకు**

**దొంగవారసత్వాల ప్రస్తావన ఎందుకు వచ్చింది**

**ఏజన్సీ చట్టాలకు విఘాతం కలిగించారా**

**రెవెన్యూ మంత్రి టేబుల్‌కి చేరిన సమాచారమేమి**

**రహస్య విచారణలో కనిపించిన డాక్టర్ ఎవరు**




**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

రాష్ట్రంపై ఓ కన్ను.. దమ్మపేట తహశీల్దార్ కార్యాలయంపై రెండో కన్ను అంటూ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించిన విషయం అందరికీ గుర్తుండే ఉంటుంది. 2024 డిశెంబర్ చివరి వారంలో ఓ పత్రిక ఇలాటి కథనాన్ని అందించింది (వార్త కాదు). సాక్షాత్తూ రెవెన్యూ మంత్రే 27.12.2024 న ఈ ఆఫీస్‌ని ప్రత్యేకంగా తనిఖీ చేసిన సందర్భంలోని ఈ వార్త మండల ఏజన్సీని గడగడలాడించిందనీ కొన్ని వర్గాలకు కంటిమీద కునుకు లేకుండా చేసిందనీ.. గుసగుసలు వినపడీ వినపడనట్లు వినిపించాయి. రెవెన్యూ మంత్రి చాలా సమయాన్ని కేటాయించి సిబ్బందిపై ప్రశ్నల వర్షం కురిపించారారోజున. ఈ సందర్భంగా మంత్రి లేవనెత్తిన అంశాల ప్రాతిపదికన పరిశీలించి చూసినప్పుడు.,ఆయన అంతరార్థాన్ని దాదాపుగా అంచనా వేశారప్పుడు. ఆయన ప్రధానంగా దృష్టిపెట్టింది ఏజన్సీలోని గిరిజనేతరుల భూవారసత్వాలు..పార్టేషన్లు. గడచిన ఐదారేళ్ళుగా ఈ అంశాల్లోనే తీవ్రస్థాయిలో ఇక్కడి రెవెన్యూ పై ఆరోపణలను ఎదుర్కొంటున్నది. ఇంకాస్త లోతుల్లోకి వెళ్ళి తొంగిచూస్తే అపరకుబేరులైదారుగురు నిబంధనలకు విరుద్ధంగా లబ్ధిపొందినట్లు వార్తలు వచ్చాయి. ఓ మాజీ రాజకీయ ప్రముఖులు ఈ రికార్డుల సమగ్రస్వరూపాన్ని ఏడాదిక్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా హైద్రాబాద్‌కి చేరవేసినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. కోటానుకోట్ల ముడుపులు చేతులు మారుతూ 1/70 సవరణలకు తలదీపం పెడుతున్నారనే ఆరోపణలకు సంబంధించి మంత్రి పొంగులేటి వద్ద ఏదేని సమాచారం ఉన్నదా అనేది ఇప్పుడు అందరి బుర్రలనూ తొలిచివేస్తున్నది. లేకపోతే అంతటి ప్రముఖుడు ప్రత్యేకించి "దమ్మపేట తహశీల్దార్ కార్యాలయం మీద తన డేగకన్ను ఉంటుందని" బహిరంగంగా ప్రకటించడం, కొన్ని ఆర్ఓఆర్‌లపై గడచిన నాల్గునెల్లుగా రెవెన్యూ ఫేషీ రహస్య విచారణ జరుపుతూ నేటికి తుది నివేదిక మంత్రి టేబుల్‌పై పెట్టినట్లు, అదిప్పుడు ఆయన పరిశీలనలో ఉన్నట్లు ధృవపడని వార్తల ద్వారా వెల్లడవుతున్నది ? ఇది చిన్న విషయం కాదు. రాష్ట్రవాప్తంగా 74 రెవెన్యూ డివిజన్లలో 594 మండల రెవెన్యూ కార్యాలయాలుండగా.,ప్రత్యేకించి దమ్మపేటనే ఆయన ఎందుకు లక్ష్యంగా పెట్టుకున్నారనేది చాలా ఆసక్తిగా ఉంది.

వారసత్వాల విషయంలో అవి నిజమైనవైతేనే ఆమోదించాలని ప్రత్యేకంగా సూచన చేశారు. దీన్నిబట్టి చూస్తే ఏజన్సీలో గిరిజనేరతుల మధ్యన భూక్రయ విక్రయాలు లేవు కాబట్టి.. కేవలం కుటుంబ సభ్యుల మధ్యన "పార్టేషన్ లేదా వారసత్వమే" అనుమతిస్తారు కాబట్టి., పైగా దగాకోర్ ధరణి చేతుల్లో ఉందికాబట్టి, క్లాస్-1 లేదా క్లాస్-2 రక్తసంబంధాలు కాకున్నా., అడ్డగోలుగా మ్యుటేషన్లు ఏమైనా చేసిపారేశారా ? అనేది ఇప్పుడు ప్రశ్నార్ధకంగా మారింది. ఏ తహశీల్దార్ హయంలో మొదలై ఏ తహశీల్దార్ కాలంలో ఈ అక్రమం ఉధృతమైందనేది కూడా కూలంకషంగా అధ్యయనం చేశారట. ఐతే 1/70 చట్టాన్ని ధర్మంతో కలిపి చూడకూడదు. ఎందుకంటే దమ్మపేట మండల ఏజన్సీలోని చాలామంది పేద రైతులు దశాబ్దాల కాలంగా రికార్డుల్లేక అవస్థలు పడుతున్నారు. ఒకవేళ ఇలాంటి వాళ్ళెవరైనా చట్టాన్ని తప్పించినా..ఇది వాళ్ళబతుకు తెరువుకాబట్టి చట్టాన్ని కాలదన్ని పాస్‌పుస్తకాలు పొందినా అది ధర్మమని అనడానికి ఎవరికీ సందేహాలు అవసరం లేదు. కానీ అపరకుబేరులు సయితం లబ్ధిపొందుతున్నారనే ప్రచారం నిజమైతే మాత్రం ప్రభుత్వాలు ఆలోచించాల్సిందే. అందులో సందేహం లేదు. ఇదే అంశంమీద ఏదైనా రాష్ట్రస్థాయిలో తవ్వకాలు మొదలయ్యాయా అనేది సందేహంగా ఉన్నది. ఇదేఅయితే చాలా కీలక రాజకీయ పర్యవసానాలు జరుగుతాయి.

**అవినీతికి దార్లు వేసిన ధరణి**

వారసత్వాలను నిజాయితీగా పరిశీలించాలని రెవెన్యూ మంత్రి ఆదేశించడం ఆహ్వానించదగ్గ పర్యవసానం. ఏజన్సీలో నిజమైన వారసత్వాలను మాత్రమే అనుమతించాలని గిరిజన చట్టాలు చెప్పినా ధరణిలో మాత్రం "పార్టేషన్" అనే మాడ్యూల్‌ని పెట్టి వదిలేశారు. చట్టానికి విరుద్ధంగా భూములు కొనుగోలు చేసిన సందర్భాల్లో కొనుగోలు దారుడు-అమ్మకం దారుడు ఇద్దరూ తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి "మేమిద్దరం వారసులం" అంటూ మౌఖిఖ వాంగ్మూలం(సెల్ఫ్ డిక్లరేషన్) ఇచ్చేస్తే చాలు తహశీల్దార్లు పరమానందం పొ ంది సంతృప్తి పొందుతారు. వెంటనే ఆ కుటుంబ సభ్యుల మధ్యన పార్టెషన్ ఐపోతుంది. మ్యుటేషన్ పూర్తయి పట్టాదారు పాస్‌పుస్తకాలు కూడా వచ్చేస్తాయి. నిజానికి కొన్నవాడికీ అమ్మినవాడికీ మధ్య ఏలాటి చుట్టరికమూ ఉండదు. అయినా దర్జాగా ఆ భూస్వామి కుటుంబంలో క్లాస్-1, క్లాస్-2, క్లాస్-3 క్యాటగిరిల వారసత్వం వచ్చేస్తుంది. ఇదేంటని నిలదీస్తే ధరణిలో అంతే ఉంది. మేం దానిప్రకారమే చేశాం. ఈ సెల్ఫ్‌డిక్లరేషన్లు అవాస్తవమైతే "పోలీస్ కేసు పెడతామంటూ" తహశీల్దార్లు తప్పుకుంటున్నారు. ఇదెక్కడి ఆటవిక రాజ్యం. ఏవడైనా పట్టుకుని బయటపెడితే "ఆన్‌సైన్" ఆప్షన్ ఉండనే ఉందిగా. తీసుకున్న డబ్బులు కూడా వెనక్కి ఇవ్వని దుష్టాంతాలు ప్రభాతవార్త వద్ద బోలెడు. అంతేకాదు ఈ అక్రమాన్ని పట్టుకోవడం కూడా చాలా కష్టం. అమ్మింది ఎవరు ? దాన్ని కొన్నదెవరు ? వీరి మధ్య వారసత్వ బంధమేంటి ? మ్యుటేషన్ పొందినవారు ఇచ్చిన సెల్ఫ్‌డిక్లరేషన్ ఎంటి ? సంబంధిత ఆర్ఐ జారీచేసిన విచారణా నివేదిక అందులో పొందుపరిచారా ? నిజానికి హిందు వారసత్వచట్టం ప్రకారం వారసత్వాల ధృవీకరణ అవసరం లేకుండానే ఆ ప్రస్తావన తీయకుండానే అప్పటికప్పుడు అమ్మేవారి కొనేవారి మధ్యన వారసత్వాన్ని దృవీకరించే అధికారం అసలు తహశీల్దార్‌కి ఎవరిచ్చారు ? ధరణిలో సందు ఉంది కాబట్టి మీ ఇష్టానుసారం చేసేస్తారా ? వీటిపై అవినీతిపరుల కాలర్‌పట్టుకునే యంత్రాంగం దురదృష్టవశాత్తూ మనవద్ద లేదు. ధరణి మ్యుటేషన్ నుంచి ఆ వివరాలు కూడా బయటకు వచ్చే పరిస్థితి లేదని ఇదే దమ్మపేట తహశీల్దార్ కార్యాలయంలోని ఓ మహిళా ఉద్యోగి గతంలో ప్రభాతవార్త వద్ద వాపోయారు. తహశీల్దార్ల మొండి ధైర్యంకూడా ఇదే. ఇన్ని విఘ్నాల మధ్యన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి "దమ్మపేట కార్యాలయంమీద కన్నేసినా వేయకున్నా" ఒకటే. ఎందుకంటే అవినీతి ఆర్గనైజ్డ్ ఐపోయింది. ప్రస్తుతం ప్రచారం జరుగుతున్నట్లు పెద్దచేపల్లి, తిమింగలాల్ని గాలమేసి పట్టిపారేసినా సమాజం బాధపడదు. పైగా సంబర పడుతుంది. ఆ పని ప్రస్తుత పాలకులు చేయగలుగుతారా లేదా అనేది కాలమే చెబుతుంది. అదే సమయంలో ఏజన్సీలోని పేద గిరిజనేతర రైతుల ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత అందరిమీదా ఉంటుంది. ఈరోజు ధరణి మరణించింది కాబట్టి పరిస్థితిలో మార్పు ఉంటుందా లేక ఇంకా పేట్రేగిపోతారా అనేది చూడాలి

**వెళ్ళిన తహశీల్దార్ అటునుంచి అటే వెళ్ళిపోయారెందుకు ?**

రెవెన్యూ మంత్రి విజిట్‌కి కొన్నాళ్ళ ముందర నాటి తహశీల్దార్ శెలవుపై వెళ్ళిపోయారు. ఆ తర్వాత అనేక మలుపులు తిరిగిన పర్యవసానాల క్రమంలో తిరిగి దమ్మపేట తహశీల్దార్‌గా వెనక్కి రానేలేదు. ఎందుకిలా జరిగిందో అంతుపట్టడంలేదు. ఇక్కడి టిడికి పూర్తికాల బాధ్యతలు అప్పగించారు తప్ప.,కొత్త నియామకమూ జరగలేదు. దీంతో ప్రజలు కాస్త ఇబ్బంది పడుతున్న మాట నిజం. ఈ పర్యవసాన నేపధ్యమేంటో అగమ్యగోచరం. ష్..గప్‌చుప్ అంతా నిశ్శబ్దం.

# శాంతి చర్చలకు ముందుకు రావాలి

**-బీజాపూర్ -తెలంగాణ సరిహద్దుల్లో కొనసాగుతున్న ముట్టడి నిర్మూలన సైనిక చర్య తక్షణమే నిలిపివేయాలి**

**-మావోయిస్టు నార్త్ - వెస్ట్ సబ్ జోనల్ బ్యూరో రూపేష్**



**చర్ల, ప్రభాతవార్త :**

శాంతి చర్చలకు ముందుకు రావాలని, బీజాపూర్ -తెలంగాణ సరిహద్దుల్లో కొనసాగుతున్న ముట్టడి నిర్మూలన సైనిక చర్య తక్షణమే నిలిచివేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) నార్త్ -వెస్ట్ సబ్‌జోనల్ బ్యూరో రూపేష్ శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. శాంతి చర్చల ద్వారా సమస్య పరిష్కారం కావాలని అందరూ కోరుకుంటున్నారని, శాంతి చర్చలకు మా పార్టీ ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని, శాంతి చర్చలకు సంబంధించి మా పార్టీ కేంద్ర కమిటీ లేఖలు కూడా జారీ చేసిందని, విశ్వాస రాహిత్యాన్ని తొలగించేందుకు మా వైపు నుంచి నిరంతర ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. అయితే ప్రభుత్వ ఉద్దేశం వేరేలా కనిపిస్తోందని, శాంతి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించే అవకాశం ఉన్నప్పటికీ అణచివేత, హింసాకాండ ద్వారా సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. దీని ఫలితంగా, బీజాపూర్‌తెలంగాణ సరిహద్దులో భారీ సైనిక ఆపరేషన్ ప్రారంభమైందని తెలిపారు. ఈ ప్రచారాన్ని వెంటనే ఆపాలని, బలగాలను ఉపసంహరించుకోవాలని,చర్చల ద్వారా సమస్యను పరిష్కరించే మార్గాన్ని అనుసరించి అనుకూల వాతావరణాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నామని కోరారు. ఈ మార్గం సానుకూల ఫలితాలను ఇస్తుందని, తుపాకీతో సమస్యను పరిష్కరించడానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న కాగర్ సైనిక్ ప్రచారాన్ని ఒక నెల పాటు వాయిదా వేయాలనే మా విజ్ఞప్తికి ప్రభుత్వం సానుకూల స్పందన కోసం ఆశతో ఎదురుచూస్తామని తెలియజేశారు.